


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com
www.news9-india.com






# సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, నవంబర్ 2:** దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

## తెలంగాణ సమాజమే

# మా కుటుంబం

**● పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? ● ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి ● మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం**

**● మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి! ● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి ● ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం ● అంబులెన్సులు ప్రారంభించిన సీఎం ● సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన ● దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం ● ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది ● హైదరాబాద్‌లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్దిగృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్**




**/హైదరాబాద్,డిసెంబర్ 2:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా

వివరాలు 2లో

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

**● పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు**

**● ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ**



**/హైదరాబాద్,డిసెంబర్ 2:** ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే

వివరాలు 2లో



# మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

**హైదరాబాద్,డిసెంబర్ 2:** పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్‌ఆర్‌ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ

వివరాలు 2లో





**● మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది**

**● 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం**

**● సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి**

**● ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు**









వివరాలు 2లో

# కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్



**సిద్దిపేట,డిసెంబర్ 2:** సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారం భించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బం దిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజ కవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాం గ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందో ళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

**● మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,డిసెంబర్ 2: జీవో 317కు సంబం ధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాం టి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

## తెలంగాణ సమాజమే మా కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్‌ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతి పక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న ఈ లారీ ఢీకొట్టడంతో చెట్టు నేలకూ లింది. ఈ ఘటనతో హైదరాబాద్- బీజాపూర్ రహదారిపై భీతా వహ వాతావరణం నెలకొంది. లారీ సృష్టించిన బీభత్సంలో మృతులను రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గమనించిన కూరగా యల వ్యాపారులు పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన పోలీ సులు కూలిన చెట్టును జేసీబీతో పక్కకు తొలగించారు. ఘటనా స్థలానికి కి.మీల దూరంలో ఆదివారం కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొని బీడీఎల్ ఉద్యోగి దంపతులు దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును విస్తరించాలని ఏళ్ల తరబడి కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్రెస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్? బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్?కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు. వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

## మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

(మొదటి పేజీ తరువాయి)

పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు

న్యూఢిల్లీ, నవంబర్ 2: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం.

## మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

- పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ
- నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు
- సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!



/న్యూఢిల్లీ, డిసెంబర్ 2: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్న అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది. దీనిపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించడంతో... మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన తొమ్మిది రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ఓ కొలిక్కి రానుంది. ఈ క్రమంలో బీజేపీ అధిష్ఠానం ఇద్దరు పరిశీలకులను నియమించింది. మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకులుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను ప్రకటించారు. వీరిద్దరూ ముంబయి వెళ్లి మహారాష్ట్ర నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్నారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపుగా ఖరారైనట్టే. నూతన సీఎం బీజేపీ నుంచే వస్తారని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఇప్పటికే తమ వైఖరి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఫడ్నవీస్ పేరును ప్రకటించడం లాంఛనమే. గురువారం నాడు ప్రమాణస్వీకారోత్సం ఉంటుందని సమాచారం. ముంబయిలోని ఆజాద్ మైదాన్ లో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



/హైదరాబాద్, నవంబర్ 2 : సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు..? అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు..? హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## హంటర్ రోడ్ లోని తేజస్వి స్కూల్ యాజమాన్యాన్ని ఖండించిన శ్రీ ధర్మశాస్త అయ్యప్ప భక్త సేవాశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ టీ ఆర్ బాలసుబ్రమణ్య గురుస్వామి మరియు గణపతి శర్మ



హన్టర్ రోడ్డు లోని తేజస్వి స్కూల్ లో మొదటి సారి మణికంఠ మాలాధారణలో ఉన్న 7వ తరగతి చదువుతున్న కన్నెస్వామిపై స్కూల్ యూనిఫామ్ వేయించిన పాఠశాల యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుమాలలో ఉన్న కన్నె స్వామిని అవమానించడం చాలా బాధాకరం అని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప భక్త సేవాశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ టీఆర్ బాలసుబ్రహ్మణ్యం గురుస్వామి అర్చకులు శ్రీ గణపతి శర్మ గారు ఖండించారు ఇలాంటి ఘటనలు తిరిగి పురావృతం కాకుండా చూడాలని తేజస్వి స్కూల్ యాజమాన్యంపై హెచ్చ రించటం జరిగింది

## ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్య



**రేగొండ :** సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకున్న ఎస్సై. ఎస్సై హరీశ్ స్వగ్రామం రేగొండ మండలం సుల్తాన్ పూర్ . ఇటీవలే వివాహం నిశ్చయం అయింది. నిన్న మావోయిస్టుల ఎన్కౌంటర్ జరిగిన పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఎస్సై సూసైడ్ చేసుకోవడంతో కలకలం. గత నెలలో ఈయన విధులు నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్ఫార్మర్స్ నెపంతో మావోయిస్టులు ఇద్దరిని హత్య చేసారు.. అప్పటి నుండి తీవ్ర ఒత్తిడిలో ఉన్నాడని సమాచారం. ఎస్సై హరీష్ ఆత్మహత్య పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది



**వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం. కార్యక్రమంలో ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేషన్ లోని వివిధ అధికారులు...**

## నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరైన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు



**వర్ధన్నపేట, డిసెంబర్ 2 (న్యూస్ 9):-**
పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దొమ్మటి కొమురయ్య కూతురు శ్వేత నిశ్చితార్థం కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు హాజరైనారు. కల్లెడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పిఎసిఎస్ ఫంక్షన్ హాల్లో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటుతూ శ్రీనివాస్ నాయక్ ,మండల ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, దుర్గేష్ , పోకలశంకర్ తదితరులు పాల్గొన్నారు

## దానాల్లోకెల్లా.. అన్నదానం గొప్పది

### -శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్

**తిరుపతి,డిసెంబర్ 2 (న్యూస్ 9 ప్రతినిధి)**



దానాల్లోకెల్లా.. అన్నదానం గొప్పది అన్న సూక్తితో శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్ స్థాపించబడిందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ అన్నారు. ఆదివారం కార్తీక అమావాస్యను పురస్కరించుకుని శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రుయా ఆసుపత్రి ప్రధాన ద్వారం ముందు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి నెల అమావాస్య రోజున తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఇలాంటి పుణ్య కార్యక్రమానికి విరాళాన్ని అందజేసి లక్ష్మీ విష్ణుదేవులు, శివపార్వతుల కృపకు, అదేవిధంగా పితృదేవతల సంతృప్తికి వారి ఆశీర్వాదానికి మీరు,మీ కుటుంబ సభ్యులు పాత్రులు కావాలని కోరుతున్నానని అన్నారు.ఇలాంటి పుణ్యకార్యాలు నిరంతరం తమ ఫౌండేషన్ నిర్వహించడానికి దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఆర్థికంగా సహాయం చేయదలిస్తే.. 9000469989 నెంబర్ కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా పంపగలరని కోరారు.

## 14 మంది"ఎర్రచందనం" దొంగలు అరెస్టు

### -రెండు వాహనాలు, రంపాలు,గొడ్డళ్లు స్వాధీనం



**తిరుపతి,డిసెంబర్ 2 (న్యూస్ 9 ప్రతినిధి)**
ఏర్పేడు సమీపంలోని నిషేదిత అటవీ ప్రాంతంలోకి చొరబడుతున్న 14 మంది "ఎర్రచందనం" దొంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి రెండు వాహనాలు,గొడ్డళ్లు, రంపాలను స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి,వి. శ్రీనివాసరెడ్డిల మార్గనిర్దేశంలో ఆర్ఐ కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ ఆదివారం రాత్రి తిరుపతి జిల్లా కృష్ణాపురం పారెస్ట్ సెక్షన్ లో ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేపట్టారు.చింతలపాలెం సమీపంలోని నిషేదిత అటవీ ప్రాంతంలో ఒక ఇన్నోవా,బొలేరో గూడ్స్ వాహనాల్లో కొంతమంది దిగుతూ కనిపించారు. అనుమానించిన టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని చుట్టుముట్టగా, పారిపోయే ప్రయత్నం చేశారు.అయితే వారిని పట్టుకోగా,వారి వద్ద పిడిలేని ఇనుప బారిసలు,గొడ్డళ్లు, రంపపు చుట్ట, వంట చేసుకోవాడానికి అవసరమైన సామగ్రి కనుగొన్నారు.వాటితో పాటు వాహనాలను స్వాధీనం చేసుకుని, అడవిలోకి చొరబడేందుకు వచ్చిన 14మందిని అదుపులోకి తీసుకున్నారు.వారిలో 13మంది తమిళనాడుకు చెందిన వారు కాగా, ఒకరు చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా,సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు..దర్శనం కల్పించడం ఆనందకరం!

### -ప్రభుత్వానికి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు



**తిరుపతి,డిసెంబర్ 2(న్యూస్9 ప్రతినిధి)**
ప్రతి నెల మొదటి మంగళవారం తిరుపతి స్థానికులతో పాటు, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు కూడా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించడం పట్ల చాలా ఆనందంగా ఉందని చంద్రగిరి శాసనసభ్యుడు పులివర్తి నాని హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014-19 మధ్య అప్పటి టిడిపి పాలనలో ప్రతి నెల మొదటి మంగళవారం స్థానికులైన తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, అదేవిధంగా తిరుమల స్థానిక ప్రజలకు దర్శనం కల్పించారన్నారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019-24 మధ్య ఐదేళ్ల కాలంలో స్థానికులకు తిరుమలేశుని దర్శనాన్ని రద్దు చేయడం బాధాకరమన్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో అప్పటి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్,టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే..గత నెల నవంబర్లో జరిగిన టిటిడి పాలకమండలి మొదటి సమావేశంలోనే బోర్డు చైర్మన్ బి.నాయుడు స్థానికులకు తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తానని తీర్మానం చేయడం గొప్ప విషయం అన్నారు.అదే కాకుండా, కేవలం తిరుపతి తిరుమల స్థానికులకు కాకుండా,చంద్రగిరి అలాగే రేణిగుంట ప్రజలకు కూడా దర్శనం కల్పించాలని తాను ఒక ఎమ్మెల్యేగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దానికి స్పందించిన టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు దానికి అంగీకరించి నేడు చంద్రగిరి,రేణిగుంట ప్రజలకు కూడా దర్శన అవకాశం కల్పించడం పట్ల ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.గతంలో తిరుమల శ్రీవారి దర్శనం కోసం స్థానిక తిరుపతి చంద్రగిరి ఎమ్మెల్యేల ఇంటి వద్ద ప్రజలు పడిగాపులు కాసేవారిని అన్నారు.కానీ ఈరోజు ఎన్డీఏ కూటమి పాలనలో ప్రజలకు అలాంటి అవస్థలు లేకుండా,ప్రతి నెల మొదటి మంగళవారం స్థానిక ప్రజలకు ఉచితంగా దర్శన భాగ్యం కలగటానికి కారణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు చంద్రగిరి నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

## అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలి

### మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.

**మేడ్చల్ కలెక్టరేట్ : డిసెంబర్ 02,** అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్





రెడ్డి అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 72 ) ఫిర్యాదులు అందాయన్నారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో ఆన్ లైన్ పెండింగ్ అప్లికేషన్లను సంఖ్యను వివరిస్తూ , ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.

## ఆన్లైన్ పనులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

### ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 02** ఆన్లైన్ పనులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను త్వరతగతిన పూర్తి చేయాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి అన్నారు. తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూరారం లోని విఐపి ఫంక్షన్ హాల్ లోఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై సోమవారం పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్లకు ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్ ఈ పి సమస్యలపై సమగ్రంగ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ, మేడ్చల్ జిల్లా అకాడమిక్ మనిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏఎచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ ఆఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్, లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చి .పలు అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ యాజమాన్యాలు అప్రమత్తం గా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చే నూతన ఆన్లైన్ ల అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సమస్య లు ఉంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టి కి తీసుకురావాలని కోరారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు రాంచంద్రయ్య, చింతల మల్లేష్, హన్మంతా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోంది

**పవన్ కల్యాణ్ పై బొత్స సత్యనారాయణ విమర్శలు**
**కూటమి ప్రభుత్వంపైనా బొత్స విమర్శలు - ఆరు నెలల్లో రూ. 70 వేల కోట్ల అప్పులు చేసిన అప్పులు ఎక్కడకు పోయాయి? - ఇప్పటి వరకు ఎన్నికల హామీలను అమలు చేయలేదు**

**అమరావతి, నవంబర్ 2:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని... స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హా' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు. కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిందని... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని... యూనిట్ కు రూ. 1.20 పైంచారని బొత్స అన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని పెంచుతున్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని... కూటమి ప్రభుత్వం గత 6 నెలల్లో చేసిన రూ. 70 వేల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయని అడిగారు. మీ సోకులకు వాడుకుంటున్నారా? అని ప్రశ్నించారు. పెన్షన్లు తప్ప ఒక పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయిందని బొత్స అన్నారు. గతంలో పథకాలు అందడం వల్ల మార్కెట్ మంచిగా ఉండేదని చెప్పారు. ఇప్పుడు వ్యాపారాలేమీ జరగడం లేదని అన్నారు. వాటాల కోసం ఎమ్మెల్యేలు తన్నుకుంటున్నారని... ఆ గొడవలకు చంద్రబాబు పంచాయితీ చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు. బెల్ట్ షాపులకు కూడా వేలం వేస్తున్నారని... తమ సమీప గ్రామంలో బెల్టు షాపుకు రూ. 50 లక్షలకు వేలం వేశారని చెప్పారు. షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు చేసుకున్నారు.

## కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలేశారు?

**స్టెల్లాను మాత్రమే పవన్ కల్యాణ్ తనిఖీ చేశారు**
**వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని నిలదీత**

**అమరావతి, నవంబర్ 2:** కాకినాడ పోర్ట్ నుంచి పెద్ద ఎత్తున బియ్యం అక్రమంగా తరలిపోతోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డ సంగతి తెలిసిందే. పవన్ కాకినాడ పర్యటన గురించి వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పందిస్తూ... స్టెల్లా షిప్ ను తనిఖీ చేసిన పవన్ కల్యాణ్ కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థికమంత్రి వియ్యంకుడు ఆ షిప్ లో బియ్యం తరలిస్తున్నారనే సమాచారం ఉందని చెప్పారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లేందుకు అనుమతించలేదని పవన్ చెపుతున్నారని... అక్కడే ఉన్న అధికారులు కాకుండా ఇంకెవరు అనుమతి ఇవ్వాలని ప్రశ్నించారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లవద్దని పవన్ కు చంద్రబాబు చెప్పారా? అని అడిగారు. కాకినాడ పోర్ట్ యజమాని రాష్ట్ర ప్రభుత్వమని... అయినప్పటికీ అరబిందో కంపెనీ ప్రస్తావన ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. తన ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం సమాధానాలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు.

## సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

**అమరావతి, నవంబర్ 2:** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు, వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జి సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. టీడీపీ, వైసీపీ నేతలపై అసభ్యకర పోస్టులను పెట్టిన కేసుల్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ లను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే ఈ పిటిషన్ ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టులో పిటిషన్లు వేసుకోవాలని సూచించింది. ఏపీ హైకోర్టును ఆశ్రయించేందుకు ఆయనకు రెండు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు భార్గవరెడ్డిని అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. భార్గవరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్, ఏపీ ప్రభుత్వం తరపున మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని సిబాల్ అన్నారు. చట్టాలు ఎప్పటివనేది ముఖ్యం కాదని... మహిళలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను చూడాలని లూథ్రా చెప్పారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## ఫారెస్ట్ అధికారుల అసమర్ధత వల్లే పులి దాడులు సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు



**కాగజ్నగర్ : కొమురం భీం డిసెంబర్ 2.** కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడిన సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు ఎం తసేపు అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టారని, అందుకే అటవీ సంరక్షణ మరియు పులుల సంరక్షణ మీద దృష్టి పెట్టలేకపోతున్నారని విమర్శించారు. ఎంతసేపు ఫారెస్ట్ కేసులు పెట్టి డబ్బులు గుంజుదామని యావలో ఉన్న ఫారెస్ట్ అధికారులు వెంటనే జిల్లాను వదిలి వెళ్తే ఈ జిల్లా బాగుపడుతుందని సూచించారు. పులుల దాడుల్లో మనుషులు చనిపోవడం అంటే ఇది పూర్తిగా ఫారెస్ట్ అధికారుల అసమర్ధతకు నిదర్శ నమని విమర్శించారు. గత రెండేళ్లలో పులి నలుగురిని పొట్టన పెట్టుకుందని, అలాగే ఏనుగు దాడిలో ఇద్దరు చనిపోయారని, వారికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇంకా అందలేదని అనా న్నరు. ఈ మీడియా సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీ శైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, పట్టణ అధ్యక్షులు సింగం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్, దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్ లు పాల్గొన్నారు.

## సి పి ఐ ( ఎం ఎల్ )(మాస్ లైన్ అనుబంధ ప్రగతి శిల జాతీయ మహిళా సంఘము )దమ్మపేట



**దమ్మపేట: డిసెంబర్ 2,** :దమ్మపేట మండలం, దమ్మపేట గ్రామంలో, సి పి ఐ ( ఎం ఎల్ )(మాస్ లైన్ )పార్టీ కార్యాలయంలో, గంగాధర. నాగ మణి మాట్లాడుతు, గత ప్రభుత్వంలో ప్రజ లకు అన్యాయం జరిగిందని కొత్త ప్రభుత్వం వస్తే ప్రజలకు నాయ్యం జరుగు తుంద ని,ఆశిస్తే ప్రజలకు మొండి చేయి చూపించే వైఖరి నెలకుంది. దెందు దెండెనని, ప్రజల మీద ప్రేమ ఉన్నట్లా లేఖ నటిస్తూ ఒకరు ఒకరు తిట్టుకోవడం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, దుయపట్టారు. అశ్వరావుపేట నియోజకవర్గం,జారి ఆదినారాయణ. ఓట్లప్పుడు ఎన్నో అబద్ధాలు వాగ్దానాలు ఇస్తూ, నేను గెలిస్తే ఎక్కడైనా స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ,ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించి ఇస్తానని మొండి చేయి చూపించారు. అన్న ఎమ్మెల్యే అన్న,గవర్నమెంట్ అంటే మీ సొంతం అనుకుంటున్నారా,గవర్నమెంట్ అంటే ప్రజలని మర్చిపోయారా,మీరు లగ్జరీ కార్లలో తిరగ టానికేనా ప్రజలు మీకు అధికారం ఇచ్చింది. ప్రజలకు మీరేమైనా చేసేది ఏమైనా ఉందా, దమ్మ పేట పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పట్టించుకోవడం లేదు. మండల వ్యాప్తిగా డ్రైనేజీలు ఎంతో ఇబ్బందికరంగా ఉన్నాయి. అయ్యా ఎమ్మెల్యే అన్న మీరు ఈ పనులన్నీ వెంటనే ప్రారంభించాలి. మన జారే అన్నను గెలిపిస్తే మనకు మంచి చేస్తాడని గెలిపిస్తే కొన్ని గుడే లలో లైటింగ్ లేవు స్తంభాలు లేవు. మీకు మంచి చేయాలని అనిపిస్తే వెంటనే ఆ పనులన్నీ చేయించగలరు. మండల వ్యాప్తిగా సిసి రోడ్లు అరకొరకగా ఉన్నాయి. ఈ పనులన్నీ వెంటనే చేయాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ ప్రగతిశీల మహిళా సంఘం దమ్మపేట డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో, గంగాధర నాగమణి. జింజనూరి ముక్తేశ్వరి. పవిత్ర. ఎస్కే ఆశ. ఇరుకుల్ల కుసుమాంజలి. రొక్కాల రత్నకుమారి. రుగం మాధవి. అన్నపురెడ్డి నాగదేవి. పాల్గొన్నారు

## ఓదెల మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో గణిత టాలెంట్ టెస్ట్



**ఓదెల : నవంబర్ 2 :**తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ఓదెల జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10 తరగతి విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్ర మంలో మండల విద్యాధికారి శ్రీ రమేష్ మరియు జిల్లా పరిషత్ పాఠశాల ఓదెల ప్రధా నోపాధ్యాయురాలు శ్రీమతి పద్మ టిఎంఎఫ్ మండల అధ్యక్షులు శ్రీ రామ కృష్ణ ప్రధాన కార్యదర్శి జి అశోక్ మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇది టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి విద్యార్థిని గాయత్రి ప్రథమ స్థానము ఎండి .సాద్, జి. అరుణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పో త్కపల్లి విద్యార్థులు రెండవ ,మూడవ సాధించారు. అదేవిధంగా మోడల్ స్కూల్ కేజీబీవీల్లో టి ఎస్ ఎం ఎస్ ఓదెల విద్యార్థినిలు తన్మై, అక్షిత, అభిజ్ఞలు ,ఒకటి రెండు మూడు స్థానాల్లో సాధించారు ఇట్టి కార్యక్రమంలో మండలంలోని హైస్కూల్ గణిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మరియు గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది.

## సీఎం రేవంత్ సభను విజయవంతం చేయండి



**ఓదెల : డిసెంబర్ 2 :**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యా యం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అన్నా రు. సోమవారం ఓదెల మండలం కొలనూర్ లో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి వేలాదిగా నర్సింగ్ ఆఫీసర్స్, పోలీసు కొలువులు, గ్రూప్– 4 తదితర ఉద్యోగాలు ఏడాది తిరగకముందే సుమారు 60 వేల వరకు చేపట్టారన్నారు. నిరుద్యోగులకు కొలువులు రావాలన్న, రైతులకు రుణమాఫీ కావాలన్నా, ప్రజలకు సంక్షమ ఫలాలు అందాలన్నా కాంగ్రెస్ తోని సాధ్యమవుతుందన్నారు. మూడు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు పంట పండించిన ప్రతి రైతుకు పంట గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వడంతో రైతన్నలు సీఎం రేవంత్ రెడ్డికి జై కొడుతున్నారన్నారు అని అన్నారు.

పెద్దపెల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అమ్మి స్తూ రైతన్నల పంటకు బాసటగా నిలుస్తున్నారు అన్నారు. ఈనె ల 4న పెద్దపెల్లిలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభలో గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగాలు సాధించిన తొమ్మిది వేల మందికి ఉద్యోగ పత్రాలు ఇవ్వడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా మన ఓదెల మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి , సామ రాజేందర్ , వేల్పుల సదాశివ్ , గుండెటి శంకరయ్య , గాజుల గోపాలకృష్ణ , చిటికెసి సమ్మయ్య, లక్ష్మయ్య శీలంబి, మల్లారెడ్డి , రాజయ్య ఉదయ , గుండేటి మల్లేష్, మాటూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పులి దాడిలో మరణించిన మురళి లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించిన సిరిపూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు



**కొమురం భీం జిల్లా కాగజ్నగర్ : డిసెంబర్ 2 :** కాగజ్నగర్ మండలంలోని గన్నారం గ్రామంలో నాలుగు రోజుల క్రితం పులి దాడిలో చనిపోయిన మోర్లే లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించిన సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోర్లే లక్ష్మి కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని, కుటుంబ సభ్యులు ఎవరు కూడా అధైర్యపడుద్దని భరోసానిచ్చారు.

పరామర్శించిన వారిలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దోతుల శ్రీనివాస్, ముక్కెర శేఖర్, రవీందర్ లు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**గుర్రంపోడు :డిసెంబర్:02** :నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం గుర్రంపోడు మండ లకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను తహ సిల్దార్ కిరణ్ కుమార్ తో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేయడం జరిగి ంది,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య,గాలి రవికు మార్,కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,సూదిని జగదీశ్వర్ రెడ్డి,కుప్ప రాములు,చనమల్ల యాదవ రెడ్డి,జాల సత్తయ్య, సయ్యద్ మియ్య,మేడి వెంకన్న, కమతం జగదీశ్వర్ రెడ్డి, పగిళ్ల లాలయ్య, బొమ్మ శ్రీను, చాడ చక్రవర్తి, మదర్ షా, గుండెబోయిన కిరన్, కన్నె బోయిన సత్తయ్య,తగుల్ల యాదయ్య, వడిత్య యాదగిరి, వలిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం



**నర్సంపేట,2 డిసెంబర్** వరంగల్ జిల్లా,నర్సంపేట మండలం,మదన్నపేట మహిళ సమాఖ్య భవనంలో సోమవారం శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతి ధిగా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ: అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి మాట్లాడుతూ: సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. మహే ందర్, ఏ.ఇ.ఓ. శ్యామ్, యూనియన్ బ్యాంక్ బి.సి. స్రవంతి, సెంట్రల్ బ్యాంక్ బి.సి. అనిత సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్ మరియు సి.సి. శోభా, మహిళా సంఘ ప్రతినిధులు వి.ఓ.ఏ అధ్యక్షులు కమల, వరలక్ష్మి మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ఏం డేవిడ్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 2 : :** జిల్లా ఆదనపు కలెక్టర్ ఎం డేవిడ్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## బ్రాహ్మణాభ్యుదయ పరిషత్ నూతన కార్యవర్గం



**ఎల్బీనగర్: డిసెంబర్ 02 :**బ్రాహ్మణాభ్యుదయ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవం సందర్భంగా జరిగిన సమా వేశంలో శ్రీ రామకావచం అంబాప్రసాద్ అధ్యక్షతన సభ్యుల అభిప్రాయాలను సేకరి ంచారు. వారి అభిప్రాయాల మేరకు నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా కురు మేటి శ్రీనివాస్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా ఎల్లికంటి వంశీకృష్ణ శర్మ, కోశాధికారిగా కురుమేటి రమా శంకర్ శర్మ, ఉపాధ్య క్షులుగా బిన్నురు నర్సింహ శర్మ, చింతలపల్లి మధుబాబు, సహాయ కార్యదర్శులుగా వేముల రాజేశ్వరరావు, చింతలపల్లి నరేందర్ శర్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఐటిసిపిఎస్పి డి ప్రాంగణంలో భారీగా అక్రమ ఇసుక నిలువలు



**బూర్గంపహాడ్ :డిసెంబర్ 2,** భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి పి ఎస్ పి డి ప్రాజెక్టు గేట్ ఎదురుగా ఎస్బిఐ ప్రక్కనగల ఐటిసి వారి లారీ యార్డ్ లో గల ఖాళీ స్థలమునందు భారీగా ఇసుక నిల్వలు (15 నుండి 20 లారీల ఇసుక) గుర్తించిన రెవెన్యూ సిబ్బంది. వెంటనే స్థానిక తాసిల్దార్ ఆదేశాల మేరకు ముగ్గు పోసి ఇసుక మొత్తాన్ని సీజ్ చేసిన డి టి రామ్ నరేష్, ఆర్ఐ ముత్తయ్య మరియు రెవెన్యూ సిబ్బంది. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా సరే ఎక్కడైనా ఇటువంటి ఇసుక నిల్వలు ఉంచినట్లయితే పూర్తి సమాచారం మాకు అందించాలని సమాచారం అందిన వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ అధికారికి తెలియజేస్తూ వారి ఆదేశాల మేరకు అది అక్రమ నిల్వలు అని గుర్తిస్తే వెంటనే వాటిని తప్పక సీజ్ చేస్తామని, వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. అసలు ఈ లారీ యార్డు స్థలము నందు ఇంతటి భారీ ఇసుక నిల్వలు ఎందుకు ఉంచారని, వీటిని ఎవరు ప్రోత్సహిస్తున్నారని, ఈ ఇసుక ఎక్కడికి రవాణా అవుతుందని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తప్పక వివరాలు పై అధికారులకు మండల ప్రజలకు తెలియజేసి, వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## గుడ్ షెఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**చెన్నారావుపేట,2డిసెంబర్** వరంగల్జిల్లా,చెన్నారావుపేటమండలం, పాపయ్యపేట గ్రామంలో గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గ్రామ సెంటర్ వద్ద మానవహారాన్ని ప్రదర్శించి ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధికాదు అంటూ అంటించుకునే వ్యాధి అంటూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను దూరం కొట్టొద్దు అంటూ నినాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జోసెఫ్ డేవిడ్ మాట్లాడుతూ:ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి అయినప్పటికీ వ్యాధిగ్రస్తులను ముట్టుకున్న మాట్లాడిన ఇతరులకు ఎలాంటి ప్రమాదం లేదని అది కేవలం రక్త మార్పిడి వల్ల మాత్రమే ఎదుటి వ్యక్తికి సోకుతుందని ఆ రక్త మార్పిడి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వేసిన నీడిల్ నుండి గాని లేక బ్లేడు నుండి గాని శారీరక సంబంధాల నుండి గాని వచ్చే అవకాశం ఉందని, అట్లాగే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సరియైన బలవద్దకమైన ఆహారాన్ని తీసుకోవాలని సమయానికి మందులు క్రమ పద్ధతిలో వాడాలని, డిసెంబర్ మాసం మొదటి రోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ప్రజలకు ఎయిడ్స్ గురించి తెలియజేయడం కోసం ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెల్త్ టీచర్ మెరుగు ప్రభా, శ్రావణ్, పెండ్యాల రాంబాబు, భీమ్ సింగ్, నాగరాజ్, శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ కు వ్యాక్సిన్..100 శాతం సక్సెస్




**అమెరిక : డిసెంబర్ 2, :**లెనాకాపవిర్ అనే డ్రగ్ తో ఏడాదికి 2 టీకాలు వేయడం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ ను నివారించ వచ్చని తేలింది. 5వేల మంది మహిళల పై నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్ లో 100% ప్రభావవంతంగా పనిచేసినట్లు వెల్లడైంది.ఇది ఎయిడ్స్ నివారణలో కీలక మలుపు అని గిలియడ్ కంపెనీతెలిపింది. ఇప్పటికే అమెరికా, కెనడా, ఐరోపా దేశాల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, 120 పేద దేశాల్లో తక్కువ ధరకు అందిస్తామని ప్రకటించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని అశ్వాపురం ఎస్సై ఎస్.కె రహూఫ్ హెచ్చరిక



**అశ్వాపురం : డిసెంబర్ 2,** :అశ్వాపురం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఈరోజు ఎస్సై ఎస్.కె రహూప్ ఆధ్వర్యంలో విస్తృత వా హన తనిఖీలు నిర్వహిం చారు. ఈ నేపథ ్యంలో వాహనదారులతో ఎస్ఐ మాట ్లాడుతూ ప్రతి దారుడు వాహనంతో పాటే వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పని సరిగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపేవారు అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని తెలిపారు. తాగి వాహనం నడపడం వల్ల దేశంలో సంవత్సరానికి లక్ష 50 వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మద్యం మత్తులో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపకూడదని హెచ్చరించారుపోలీసులు ఎప్పుడు పౌర సమాజానికి మంచి స్నేహితులని మంచి చేసిన వారికి అండగా ఉంటూ చెడు చేసిన వారికి కచ్చితంగా శిక్ష ఉంటుందన్నారు. 18 ఏళ్లు పైబడి డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు శిక్షలు తప్పవు అని తెలిపారు ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఏటూరునాగారం ఎన్‌కౌంటర్.. మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్ : డిసెంబర్ 2,** :ఏటూరునాగారం ఎన్‌కౌంటర్.. మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని హైకోర్టు ఆదేశంఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని సోమవారం తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరపు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. పోస్టుమార్టం ముగిసిన తర్వాత రేపటి వరకు మృతదేహాలను భద్రప ర్చాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

## సలాబత్పూర్ హనుమాన్ ఆలయంలో హుండీ లెక్కింపు పూర్తి



**మద్నూర్: డిసెంబర్ 02,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబత్పూర్ గ్రామంలో గల ప్రసిద్ధి చెందిన ఆంజనేయ స్వామి ఆలయంలో సోమ వారం రోజున ఆలయ హుండీ లెక్కింపు నిర్వహిం చారు. హుండీ లెక్కింపులో 3లక్షల 64వేల 440 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్ తెలిపారు. నిజామాబాద్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత ప్రతిభా పోటీలను నిర్వహించిన మండల గణిత ఫోరమ్ అధ్యక్షులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి



**చెన్నారావుపేట,2 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నా రావుపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మం డల స్థాయి గణిత ప్రతిభా పోటీ లను మండల గణిత ఫోరమ్ అధ్యక్షులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి బైరి సరళ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ:విద్యార్థులకు గణితంపై గణిత ప్రతిభా పోటీలను నిర్వహించడం వల్ల విద్యార్థులు పట్టు సాధించగలుగుతారని తెలిపారు.అలాగే చెన్నారావుపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ మాట్లాడుతూ: మానవాళి అభివృద్ధిలో గణిత శాస్త్రం ఎంతో ప్రాముఖ్యమని తెలిపారు.అలాగే మండల గణిత ఫోరమ్ అధ్యక్షులు గోపు ఇంద్రకర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ: గణిత ప్రతిభా పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. మండల స్థాయి గణిత ప్రతిభా పోటీల విజేతలుగా ప్రధమ బహుమతి బి.మధుమతి ఝల్లి హైస్కూల్, ద్వితీయ బహుమతి నాగ చైతన్య ఝల్లి హైస్కూల్, తృతీయ బహుమతి వి.ఆకాష్ ఉప్పరపల్లి హైస్కూల్, ఆర్.స్పందన ఉప్పరపల్లి హైస్కూల్, సి.హెచ్.సౌమ్య చెన్నారవుపేట హైస్కూల్ నుండి గెలుపొందారు.విజేతలు డిసెంబర్ 11న మామునూరు క్యాంప్ హైస్కూల్ యందు నిర్వహించే జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణిత ఫోరమ్ మండల ప్రధాన కార్యదర్శి అంగోతు భద్రయ్య, ఈదునూరి రవీందర్ రెడ్డి, కొక్కొండ రజిని, పుల్లూరి జగన్మోహన్, సతీష్ కుమార్, రమేష్, షరీఫ్, రజిత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ అందజేస్తున్న గంగావత్ వెంకన్న



**గార్ల: డిసెంబర్ 2** :గంగావత్ వెంకన్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా ఉద్యోగం చేసుకుంటూ పేద విద్యార్థులకు తన వంతు సహాయం చేసేందుకు జడ్పీహెచ్ఎస్ పెద్దకిష్టాపురం పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు.10వ తరగతి విద్యార్థులు చక్కగా ప్రణాళిక బద్ధంగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అభిప్రాయపడ్డారు .ఈ కార్యక్రమంలో భాగంగా తాను ప్రతిఏటా పెద్దకిష్టాపురం 10వ తరగతి విద్యార్థులకు వితరణగా అందించే ఆల్ ఇన్ వన్ గైడ్ లను అందించరు . విద్యార్థులు ఈ గైడ్లను సద్వినియోగపరుచుకొని బాగా ప్రాక్టీస్ చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఉద్ఘాటించారు...ప్రతి సంవత్సరం తమ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లను అందిస్తూ మంచి ఫలితాలు రావడానికి తన యొక్క సహాయ సహకారాలను అందిస్తూ పాఠశాల అభివృద్ధి కోసం ఎప్పుడూ తన వంతు కృషి చేస్తున్న గంగావత్ వెంకన్న ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ చంద్రమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు...ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి కి కేరాఫ్ అడ్రస్ మహారాష్ట్ర నిలిస్తే హెచ్ఐవీ రోగుల సంఖ్యలో నెం.2 స్థానంలో ఏపీ..!

**ఢిల్లీ :డిసెంబర్ 2,** :దేశంలో అత్యధిక హెచ్ఐవీ రోగుల జాబితాలో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలుస్తోంది. ఏపీ కంటే ఎక్కువగా మహారాష్ట్రలో మొత్తం 2,39,797 మంది హెచ్ఐవీ రోగులున్నారు. కాగా ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 16.88 లక్షల మంది హెచ్ఐవీ రోగులు ఈ పథకం కింద చికిత్స పొందుతున్నారు. తెలంగాణలో హెచ్ఐవీ రోగుల సంఖ్య 1,03,933గా ఉంది.ఏపీలో 2019-20లో నమోదైన హెచ్ఐవీ రోగుల సంఖ్య 1,92,693 కాగా.. 2023-24 నాటికి ఆ సంఖ్య 2,22,338కు పెరిగింది. అంటే రోగుల సంఖ్య 15.38% పెరిగింది. వీరిలో 90% మంది 15-49 సంవత్సరాలు మధ్య వయస్సు వారే. దాదాపు 90% మందికి సురక్షితంకాని లైంగిక సంబంధాల కారణంగానే హెచ్ఐవీ సోకుతున్నట్లు గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. గుంటూరు.



తూర్పు గోదావరి ,కృష్ణ, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్లు తేలింది.హెచ్ఐవీ బాధితులకు ఆర్థిక సాయం కోసం ఏఆర్‌టీ పింఛను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తున్నారు.చాలామంది ప్రజలు హెచ్ఐవీ, ఎయిడ్స్ ఒకటే అనుకుంటున్నారు. అది నిజం కాదు. హెచ్ఐవీ అంటే "హ్యూమన్ ఇమ్యునో డెఫిసియన్సీ వైరస్". ఈ సూక్ష్మక్రిమి మానవ శరీరంలో ప్రవేశించి, శరీరంలోనే వృద్ధి చెంది, రోగ నిరోధక శక్తిని క్రమేణా నాశనం చేస్తుంది. ఈ కారణంగా ప్రజల ఆరోగ్యం క్రమంగా క్షీణించి అనేక వ్యాధుల బారిన పడతారు. ఎయిడ్స్ అంటే, "అక్వైర్డ్ ఇమ్యునో డెఫిసియన్సీ సిండ్రోమ్". హెచ్ఐవీ మానవ శరీరంలో వృద్ధి చెందాక, రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు ఏర్పడే అనారోగ్య పరిస్థితి ఇది. హెచ్ఐవీ ఉన్న అందరూ ఎయిడ్స్ రోగులు కాదు. హెచ్ఐవీ నుంచి ఎయిడ్స్ దశలోకి మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. హెచ్ఐవీ సోకినప్పటికీ, బలవర్ధకరమైన ఆహారం, క్రమం తప్పని చికిత్స, వ్యాయామాలతో చాలా ఏళ్లపాటు సాధారణ ప్రజల్లాగే ఆరోగ్యంగా జీవించవచ్చు.

# విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ అందజేస్తున్న గంగావత్ వెంకన్న



**గార్ల: డిసెంబర్ 2,:** గంగావత్ వెంకన్న శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా ఉద్యోగం చేసుకుంటూ పేద విద్యార్థులకు తన వంతు సహాయం చేసేందుకు జడ్పీహెచ్ఎస్ పెద్దకిష్టాపురం పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు.10వ తరగతి విద్యార్థులు చక్కగా ప్రణాళిక బద్ధంగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అభిప్రాయపడ్డారు .ఈ కార్యక్రమంలో భాగంగా తాను ప్రతిఏటా పెద్దకిష్టాపురం 10వ తరగతి విద్యార్థులకు వితరణగా అందించే ఆల్ ఇన్ వన్ గైడ్ లను అందించరు . విద్యార్థులు ఈ గైడ్లను సద్వినియోగపరుచుకొని బాగా ప్రాక్టీస్ చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఉద్ఘాటించారు...ప్రతి సంవత్సరం తమ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్లను అందిస్తూ మంచి ఫలితాలు రావడానికి తన యొక్క సహాయ సహకారాలను అందిస్తూ పాఠశాల అభివృద్ధి కోసం ఎప్పుడూ తన వంతు కృషి చేస్తున్న గంగావత్ వెంకన్న ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ చంద్రమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు...ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు తరుణ్ తేజ్(6సం) మృతి

### టాటా ఏసీ వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడమే కారణమని తెలిపిన ఎస్సై రాజేష్ రెడ్డి



**చెన్నారావుపేట,2డిసెంబర్:**వరంగల్ జిల్లా,చెనా ్నరా వుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో రామన్నకుంట తండాకు చెందిన గుగులోతు భాస్కర్ కుమారుడు తరుణ్ తేజ్(6) రోడ్డు ప్రమాదానికి గురై హనుమకొండ రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే రామన్నకుంట తండాకు చెందిన గుగులోతు భాస్కర్ మరియు తన కుమారుడు బైక్ పై వైద్యం కోసం అమీనాబాద్ గ్రామానికి తీసుకెళ్లి తిరిగి రామన్నకుంట తండాకు వస్తుండగా, నెక్కొండ నుండి నర్సంపేట వైపుకు వస్తున్న టాటా ఏసీ వాహన డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడం వల్ల ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స కోసం హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాలుడు సోమవారం మృతి చెందాడు.బాలుడి తండ్రి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు అజాగ్రత్తగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన

### విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ మరియు ఓటు హక్కు వినియోగం పై అవగాహన కలిగి ఉండాలి,మండల విద్యాశాఖాధికారి బైరి సరళ



**చెన్నారావుపేట,2 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని ఝల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలపై సోమవారం మాక్ ఎలక్షన్ ప్రక్రియను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి బైరి సరళ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నల్లా శ్రీవాణి హాజర య్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.పి.డి.ఓ. మాట్లాడుతూ: విద్యార్థులు తమ గ్రామ పంచాయతీ ఎన్నికలు మరియు ఓటింగ్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని, ఓటు హక్కు గురించి విద్యార్థులకు తెలియజేస్తే ఇంట్లోని తల్లిదండ్రులకు వివరించగలుగుతారని, ఈ వయసులో విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యత తెలియజేస్తే భవిష్యత్తులో వారు వేసే ఓటు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించగలుగుతారని తెలిపారు. ఎం.ఈ.ఓ. సరళ విద్యార్థులు నిర్వహించిన మాక్ గ్రామపంచాయతీ ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుల్లూరి జగన్మోహన్, వెంకటేశ్వర రావు, నాగేంద్ర చారి, సరితా, అశోక్, అనిత, శైలజ, పద్మ, భిక్షపతి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## ఏపీలో తొలిసారిగా తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల భేటీ.. పెండింగ్ సమస్యలపై కీలక చర్చ!



**హైదరాబాద్ :**ఏపీలో తొలిసారిగా రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు భేటీ అయ్యారు. రాష్ట్ర విభజన సమస్యలపై మంగళగిరిలోని ఏపీ ఐఐసీ కార్యాలయంలో ఏపీ, తెలంగాణ అధికారుల కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు తెలంగాణ సీఎస్ శాంతికుమారి, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రవి గుప్తా విజయవాడకు వెళ్లారు. ఏపీ సీఎస్ నీరభ్‌కుమార్, తెలంగాణ సీఎస్ శాంతికుమారి నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల అధికారులు సమావేశమై.. పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చిస్తున్నారు.ండు తెలుగు రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారమే అజెండాగా ఇరు రాష్ట్రాల సీఎస్‌ల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతున్నట్లు తెలుస్తోంది. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తుల పంపకంపై ప్రధానంగా చర్చించనున్నారు. వీటితో పాటు విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల పరస్పర మార్పిడి, వృత్తి పన్ను పంపకంపై అధికారుల కమిటీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. 2024 జూలై 5 తేదీన సీఎంల సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై అధికారులు లోతుగా చర్చించే అవకాశం ఉందని సమాచారం.

## పార్టీ ఎమ్మెల్యేకు.. బీజేపీ షోకాజ్ నోటీస్



**బెంగళూరు:** పార్టీ ఎమ్మెల్యేకు బీజేపీ షోకాజ్ నోటీస్ జారీ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడుతున్నట్లు ఆరోపిం చింది. గతంలో అనేకసార్లు షోకాజ్ నోటీసు జారీ చేసినప్పటికీ తీరు మారకపోవడాన్ని విమర్శి ంచింది. కర్ణాటకకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్, ఆ రాష్ట్రంలోని పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. దీంతో బీజేపీ ఆయనకు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. రాష్ట్ర స్థాయి పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా మీ తిరుగుబాటు, పార్టీ ఆదేశాలను ధిక్కరించడం కొనసాగుతున్నదని విమర్శించింది. రాజకీయ, ప్రజా ప్రాముఖ్యత విషయాలపై పార్టీ అధికార వైఖరికి విరుద్ధంగా బహిరంగ ప్రకటనలు చేయడం, మీడియా సమావేశాలు నిర్వహించడాన్ని తప్పుపట్టింది.కాగా, పార్టీలో సీనియారిటీ, సుదీర్ఘ కాలం ఉన్న దృష్ట్యా గతంలో సమర్పించిన వివరణలపై కేంద్ర క్రమశిక్షణా సంఘం ఉదాసీనంగా వ్యవహరించిందని బీజేపీ తెలిపింది. గతంలో అనేకసార్లు షోకాజ్ నోటీసు జారీ చేసినప్పటికీ, సత్ప్రవర్తనపై మీరు హామీ ఇచ్చినప్పటికీ, క్రమశిక్షణా రాహిత్య చర్యలు కొనసాగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో మీపై పార్టీ ఎందుకు క్రమశిక్షణా చర్య తీసుకోకూడదో అన్నది ఈ నోటీసు అందిన పది రోజుల్లో వివరణను ఇవ్వాలని షోకాజ్ నోటీస్‌లో పేర్కొంది.

మరోవైపు బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్ ఇటీవల వక్ఫ్ బిల్లు సవరణలపై ప్రజా చైతన్య ప్రచారాన్ని ప్రతిపాదించారు. దీనిపై సొంతంగా కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు. అయితే పలువురు పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు.కాగా, 2023 డిసెంబర్‌లో యత్నాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరోనా తొలి వేవ్ సమయంలో యడియూరప్ప ప్రభుత్వ హయాంలో రూ.40,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. అలాగే తనను పార్టీ నుండి బహిష్కరిస్తే ఈ అక్రమాలను బయటపెడతానని ఆయన హెచ్చరించారు.

## అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో స్పీకర్ ఓం బిర్లా సమావేశం



**హైదరాబాద్ :**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని లోక్‌సభ స్పీకర్ ఛాంబర్ సమావేశం జరుగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులవుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి సభాకార్యకలాపాలు జరగక పోవడంతో విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. వివిధ అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టడం, స్పీకర్ సభను వాయిదా వేయడం జరుగుతోంది.దాంతో పార్లమెంట్‌లో చర్చ చేపట్టడం ప్రభుత్వానికి ఇష్టం లేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓంబిర్లా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఈ సమావేశం కొనసాగుతోంది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్లను స్పీకర్ కోరనున్నట్లు సమాచారం.

కాగా పార్లమెంట్‌లో గౌతమ్ అదానీ వ్యవహారంపైన, మణిపూర్ అంశంపైన, సంభాల్, అజ్మేర్ ఘటనలపైన, నిరుద్యోగ సమస్యపైన ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. గత ఐదు రోజులుగా ప్రతిపక్షాలు ఇవే అంశాలపై చర్చకు పట్టుబడుతుండగా స్పీకర్ సభను వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇవాల్టి ఫ్లోర్ లీడర్ల సమావేశం తర్వాతనైనా లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా సాగుతాయో లేదో చూడాలి

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 80వేల మార్క్‌ని దాటిన సెన్సెక్స్



**హైదరాబాద్ :**దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఇటీవల వరుస నష్టాలతో ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు సోమ వారం లాభాల బాటలో కొనసాగాయి. అంత ర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు పెరిగిన కొనుగోళ్లతో.. సెన్సెక్స్ ప్రారం భంలోనే 500 పాయింట్లకుపైగా పెరిగింది. ముఖ్యంగా చివర సెషన్‌లో మార్కెట్లలో కొనుగోళ్లు కనిపించడంతో సెన్సెక్స్ 80వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 79,743.87 పాయింట్ల వద్ద మొదలైంది.ఇంట్రాడేలో 79,308.95 పాయిం కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 80,337.82 పాయింట్లకు పెరిగింది. చివరకు 445.29 పాయింట్ల నష్టంతో 80,248.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 142.90 పాయింట్ల లాభంతో 24,274 వద్ద ముగిసింది. నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, అపోలో హాస్పిటల్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ అత్యధికంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, ఎన్‌టీపీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్‌అండ్‌టీ నష్టపోయాయి. రియాల్టీ, ఫార్మా, మెటల్, ఆటో, మీడియా ఒకశాతం శాతం వృద్ధితో లాభాల్లో ముగిశాయి. బీబీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం శాతం చొప్పున పెరిగాయి.

## కానిస్టేబుల్ నాగమణి హత్య కేసులో ట్విస్ట్.. వెలుగులోకి కొత్త కోణం కానిస్టేబుల్ నాగమణి



**ఇబ్రహీంపట్నం:** కానిస్టేబుల్ నాగమణి హత్యలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తొలుత పరువు హత్య అనుకున్నప్పటికీ కారణాలు వేరే ఉన్నాయని తెలుస్తున్నది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నాగమణి సోమవారం ఉదయం హత్యకు గురయ్యారు. ఇది పరువు హత్య అని తొలుత భావించినప్పటికీ పోలీసుల విచారణలో ఆస్తి గొడవలే కారణమని తెలుస్తున్నది.రాయపోల్‌కు చెందిన నాగమణి గత నెల 1న.. అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ను వివాహం చేసుకున్నది.

# రేవంత్ రెడ్డి నన్ను కాల్చి చంపినా.. నేను నోరు లేని పేదబిడ్డల పక్షపాతిగానే ఉంటా

### : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు.మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ..ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు..? అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా..? అని ఆర్ఎస్పీ నిలదీశారు.మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా?రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు..? హయత్ నగర్‌లో ఇంటర్మీడి యట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల పాసైతరు? మీ పిల్ల లకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా? ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి దాపురించిన పరిస్థితిని మీరెట్ల చూస్తరు? అని రేవంత్ రెడ్డిని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.మీ సైకో-రౌడీ కుట్రలు బంజేయండి..బ్లాక్ అయి అత్యంత దుర్గంధం వెదజల్లుతున్న టాయిలెట్లు ఉంటే విద్యా ర్థులు కాలకృత్యాలు ఎట్ల తీర్చుకుంటరు? విధిలేక రోజూ బహి రంగ మల విసర్జనకు చీకట్లో ఈ పేద బిడ్డలు భయంభయంగా పోతున్నారు! అడవుల్లో వాళ్లకు ఏమైనా పాములు తేళ్లు కరిస్తే వాళ్ల ప్రాణాలకు మీరు గ్యారంటీ ఇవ్వగలరా? కుళ్లి పోయిన కూరగాయలతో పిల్లలకు వంటలెట్ల చేస్తరు? మీ ఇంట్లో అట్లనే తింటారా? యూనిఫాంలు, దుప్పట్లు, బెడ్లు, బూట్లు లేకుండా, రోజూ అడవుల్లో ఈగలు దోమల మధ్య చదవడానికి ఈ పిల్లలు ఏమైనా పశువులా? మీకు దమ్ముంటే బంగళా నుండి బయ టికొచ్చి గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ విద్యాలయాల్లోకి వెళ్లం డి.మీ సైకో-రౌడీ కుట్రలు బంజేయండి.

# జేఈఈ అడ్వాన్స్‌డ్-2025 పరీక్ష తేదీ వచ్చేసింది..



**హైదరాబాద్ :**ఐఐటీలు, నిట్‌లు, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కళాశాలల్లో బీఈ/ బీటెక్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్ పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది. 2025 మే 18 రెండు సెషన్లలో పరీక్ష నిర్వహిస్తారు. మే 18 ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష నిర్వహిస్తారు. ఐఐటీల్లో అడ్మిషన్ల కోసం అభ్యర్థులు రెండు పరీక్షలు తప్పనిసరిగా రాయాల్సిందే. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) మోడ్‌లో పరీక్ష జరుగుతుంది. ఒక అభ్యర్థి రెండేండ్లలో గరిష్టంగా రెండు సార్లు ఈ పరీక్షకు హాజరు కావచ్చు.జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 2000 అక్టోబర్ ఒకటో తేదీ తర్వాత జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఐదేండ్ల వరకూ సడలింపు ఉంటుంది. దీని ప్రకారం ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు 1995 అక్టోబర్ ఒకటో తేదీ తర్వాత జన్మించి ఉండాలి.జేఈఈ మెయిన్ 2025 పరీక్షలో ఉత్తీర్ణులైన (అన్ని క్యాటగిరీల విద్యార్థుల్లో 2.50 లక్షల మంది మాత్రమే జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హులు. ఫిజిక్స్, కెమెస్ట్రీ, మ్యాథమేటిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా 2024,2025 విద్యా సంవత్సరాల్లో 12వ తరగతి తత్సంబంధ సమాన పరీక్ష తొలిసారి పాస్ అయి ఉండాలి.జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు దరఖాస్తు కోసం టిప్స్..జేఈఈఅడ్వ్.ఏసీ.ఐఎన్ అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలి.జేఈఈ మెయిన్ 2025 అప్లికేషన్ నంబర్, పాస్ వర్డ్ ఉపయోగించి జేఈఈ అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ యాక్సెస్ చేసుకోవాలి.అప్లికేషన్ ఫామ్ నింపి, అవసరమైన పత్రాలు అప్ లోడ్ చేయాలి.అటుపై అప్లికేషన్ ఫీజు చెల్లించి అప్లై చేయాలి.తదుపరి అప్లికేషన్ ఫామ్ డౌన్ లోడ్ చేసి, ప్రింట్ తీసుకోవాలి.జేఈఈ అడ్వాన్స్ రిజిస్ట్రేషన్ ఫీజుజేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు క్యాటగిరీల వారీగా వేర్వేరుగా ఉంటుంది. అన్ని క్యాటగిరీల్లో బాలికలతోపాటు ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.1,450, ఇతర అభ్యర్థులు రూ.2,900 చెల్లించాలి. సార్క్ దేశాల్లో నివసిస్తున్న పీఐఓ / ఓసీఐలతోపాటు విదేశీ విద్యార్థులు 90 డాలర్లు, సార్క్‌యేతర దేశాల్లో నివసిస్తున్న విద్యార్థులు 180 డాలర్లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి.

# రైతుల ఆందోళన.. ఢిల్లీ నోయిడా సరిహద్దుల్లో భారీగా ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్ :** కేంద్రం వైఖరికి నిరసనగా రైతులు మళ్లీ పోరుబాట పట్టారు. తమ డిమాండ్ల విషయంలో మోదీ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు మరోసారి కదం తొక్కారు. తమ డిమాండ్ల సాధన కోసం నేడు పార్లమెంట్ కాంప్లెక్స్ ముట్టడికి రైతు సంఘాల నేతలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం యూపీ రైతులు నోయిడా నుంచి ఢిల్లీకి మార్చ్ నిర్వహించారు. రైతుల ఆందోళనతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. రైతుల పాదయాత్రతో భారీగా ట్రాపిక్ జామ్ ఏర్పడింది.డిసెంబర్ 6న ఢిల్లీకి పాదయాత్రకనీస మద్దతు ధరకు చట్టబద్ధతతో పాటు పలు డిమాండ్లపై రైతులు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నా కేంద్రం స్పందించడం లేదు. వారితో చర్చలకు సైతం సుముఖత చూపడం లేదు. దీంతో కేంద్రం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతుల డిమాండ్ల సాధనకు ఈ నెల 6న దేశ రాజధాని ఢిల్లీకి పాదయాత్ర నిర్వహించాలని పంజాబ్‌కు చెందిన రైతు నేత శర్వణ్ సింగ్ పంధేర్ పిలుపునిచ్చారు. దేశంలోని రైతులందరూ వారివారి నేతలు, సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్రగా ఢిల్లీకి కదిలి రావాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని భద్రతా దళాలు ఫిబ్రవరి 13న నిలిపివేయడంతో వారు పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని శంభు, ఖనౌరి ప్రాంతాల్లో నిలిచిపోయారని పంధేర్ ఆదివారం మీడియా సమావేశంలో చెప్పారు. శంభు, ఖనౌరిలలో రైతులు 293 రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారన్నారు.ఉద్యమ కార్యాచరణ ఇలా..రైతుల పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిపై శర్వణ్ సింగ్ మండిపడుతూ శంభు నుంచి దేశ రాజధానికి ర్యాలీ నిర్వహించాలని కోరారు. ఈ మేరకు ఆయన ఉద్యమ కార్యాచరణను వివరించారు. తొలుత రైతులందరూ శంభు వద్ద కలిసి గ్రూప్‌లుగా ఏర్పడాలని, మొదటి గ్రూప్ రైతులకు శత్నాం సింగ్ పన్ను, సురేందర్ సింగ్ చౌతాలా, సుర్జిత్ సింగ్ ఫూల్, బల్జిందర్ సింగ్ నాయకత్వం వహిస్తారని చెప్పారు. ఈ గ్రూప్ తమకు కావాల్సిన నిత్యావసరాలను తీసుకుని ఢిల్లీ వైపు శాంతియుతంగా ర్యాలీగా వెళ్లాలన్నారు. రైతులు ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాదయాత్ర కొనసాగిస్తారని, తర్వాత రోడ్డు పక్కన రాత్రుళ్లు గడుపుతారన్నారు. అయితే ఒక్కో గ్రూప్‌లో ఎంతమంది ఉండాలన్న విషయాన్ని తర్వాత తెలియజేస్తామన్నారు. కేరళ, ఉత్తరాఖండ్, తమిళనాడు తదితర రాష్ట్రాల రైతులు డిసెంబర్ 6న ఆయా రాష్ట్రాల అసెంబ్లీలకు ప్రదర్శన నిర్వహించాలని రైతు నేత గుర్మీనీత్ కోరారు. కాగా, ఖనౌరి సరిహద్దులో ఎస్‌కేఎం నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ తన ఆమరణ నిరాహార దీక్షను కొనసాగించారు.రైతుల డిమాండ్లివితాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలని రైతులు ప్రధానంగా కోరుతున్నారు. రుణ మాఫీ చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు పెంచరాదని, రైతులపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని, 2021 లఖింపూర్ ఖీరి బాధితులకు న్యాయం చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పునరుద్ధరించాలని, ఆందోళనలో మ రణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పెద్దపల్లి జిల్లాలో కోడి పందాలు, ఏడుగురి అరెస్టు.. 13 పందెం కోళ్ళు, 60 కత్తులు స్వాధీనం



**హైదరాబాద్ :**పెద్దపల్లి జిల్లాలో కోడి పందాలు కలకలం సృష్టిస్తున్నాయి. సంక్రాంతి పండుగకు ఆంధ్రాలో ఎక్కువగా జరిగే కోడి పందాలు.. సంక్రాంతికి 50 రోజుల ముందే పెద్దపల్లి జిల్లాలో కోడి పందాలు మొదలు కావడం ఆందోళనకు గురి చేస్తోంది. కోడి పందాలపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించి కొరడా ఝుళిపించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మండలం కాపులపల్లిలో రహస్యంగా కోడి పందాలు నిర్వహిస్తున్నారు. పందెంరాయుళ్ళు డబ్బులు పెట్టి పందెం కాస్తూ జోరుగా దందా నడిపిస్తున్నారనే సమాచారంతో కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి నిర్వహించారు. ఏడుగురు పట్టుబడ్డారు. వారి నుంచి 13 పందెం కోళ్ళు, 60 కత్తులు, ఐదు మొబైల్స్, రూ. 6530/- నగదు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడ్డ వారిలో..రాగినేడుకు చెందిన తాళ్ల రాములు, యాదగిరి అనిల్, పాలకుర్తికి చెందిన రావుల మధునయ్య, కొత్తపల్లికి చెందిన వెంకటేష్, బ్రాహ్మణపల్లికి చెందిన మూల మహేందర్, పెద్దపల్లి చెందిన బుడగడ్డ నర్సయ్య, సుల్తానాబాద్ కు చెందిన మైదంపల్లి రవితేజ ఉన్నారు. మరికొందరు పారిపోయినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ రమేష్ బాబు తెలిపారు. జూదంలా మారిన కోడిపందాలు నిషేధితమని, ఎక్కడైనా ఆడితే పోలీసులకు సమాచార ఇవ్వాలని కోరారు.

ఇద్దరు దొంగలు అరెస్టు...పొద్దంతా లారీలను నడుపుతూ రాత్రి కాగానే ప్రధాన రోడ్ల వద్ద ఉన్న ఏటీఎంల్లో చోరీలకు ప్రయత్నిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు లారీ డ్రైవర్లను ఎన్టీపీసీ పోలీసులు అరెస్టు చేశారు. రాజీవ్ రహదారి టీటీఎస్ ఎదురుగా ఉన్న యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో గత నెల 26న చోరీకి విఫలయత్నం చేశారు. బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి గోదావరిఖని ఏసీపీ రమేశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ టీమ్ విచారణ చేపట్టగా ఏపిలోని కృష్ణా జిల్లా నందిగామకు చెందిన తుమ్మల మధు, బండ్ల అబ్రహాంలు పట్టుబడ్డారని తెలిపారు. వారి నుంచి నేరం చేయడానికి ఉపయోగించిన లారీ, ఇనుప సుత్తి, జర్కిన్స్, మంకీ క్యాపులు, మాస్కులు, బ్లౌజులు, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ప్రకటించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఉసిరికాయల జ్యూస్‌ను ఇలా తయారు చేయండి.. ఈ సీజన్‌లో రోజూ తాగితే ఎన్నో లాభాలు..!



**హైదరాబాద్ :**ఉసిరికాయలు.. వీటినే హిందీలో ఆమ్లా అని.. ఇంగ్లిష్‌లో గూస్ బెర్రీ అని పిలుస్తారు. వీటిని పోషకాలకు గనిగా చెబుతారు. ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచి ఉసిరికాయలను ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదం చెప్పిన త్రిఫలాల్లో ఉసిరి కాయలు కూడా ఒకటి. దీంతో అనేక ఔషధాలను కూడా త యారు చేస్తారు. ఈ సీజన్‌లో మనకు ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. ఉసిరికాయల్లో విటమిన్ సితోపాటు యాంటీ ఆక్సిడ ెంట్లు, అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఉసిరికాయలను తింటే శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. ఉసిరికాయలను ఏ విధంగా అయినా సరే తీసుకోవచ్చు. దీన్ని జ్యూస్‌లా చేసి చాలా మంది తీసుకుంటారు. ఉసిరికాయ జ్యూస్ అయితే మనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని ఎప్పుడైనా సరే తెచ్చి తాగవచ్చు.రోగ నిరోధక శక్తికి.. ఉసిరికాయ జ్యూస్‌ను తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అందుకనే ఈ జ్యూస్‌ను సూపర్‌ఫుడ్‌గా కూడా చెబుతారు. ఉసిరికాయ జ్యూస్‌ను తాగితే చర్మం కాంతివ ంతంగా మారి మృదువుగా ఉంటుంది. వయస్సు మీద పడిన లక్షణాలు కనిపించవు. ఉసిరికాయల్లో ఉండే యాంటీ ఆక్సిడె ంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాడి వాటిని నాశనం చేస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు అంత త్వరగా రావు. యవ్వనంగా కనిపిస్తారు. కాబట్టి యవ్వనంగా కనిపించాలంటే ఉసిరికాయ జ్యూస్‌ను తాగాల్సి ఉంటుంది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల తీవ్రమైన వ్యాధుల నుంచి కూడా బయట పడవచ్చు. సహజ సిద్ధంగా శక్తి..ఉసిరికాయ జ్యూస్ మనకు సహజసిద్ధంగా శక్తిని అందిస్తుంది. దీన్ని తాగితే శరీర శక్తి సామర్థ్యాలు పెరుగు తాయి. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె పనితీరు మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. అనేక పోషకాలు కూడా లభిస్తాయి. ఉసిరికాయ జ్యూస్‌ను మనం ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అందుకు గాను తాజా ఉసిరికాయలను అరకిలో తీసుకోవాలి. నీళ్లు 2 కప్పులు, తేనె లేదా చక్కెర (అవసరం అనుకుంటేనే) 2 నుంచి 3 టేబుల్ స్పూన్లు, నల్ల ఉప్పు చిటికెడు తీసుకోవాలి.ఇలా జ్యూస్‌ను తయారు చేయాలి..ముందుగా ఉసిరికాయలను బాగా కడిగి దుమ్ము, ధూళి, మట్టి లేకుండా శుభ్రం చేసి బాగా ఆరబెట్టాలి. తరువాత విత్తనాలను తీసేసి కాయలను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. తరువాత ఉసిరికాయ ముక్కలను బ్లెండర్‌లో వేసి అందులో ఒక కప్పు నీళ్లను పోసి మెత్తని పేస్ట్‌లా బ్లెండ్ చేయాలి. తరువాత ఒక శుభ్రమైన వస్త్రంలో పోసి వడకట్టాలి. వస్త్రాన్ని బాగా పిండుతూ జ్యూస్ తీయాలి. అందులో మిగిలిన కప్పు నీళ్లను పోసి బాగా కలపాలి. దీంతో రుచి బాగా స్ట్రాంగ్‌గా ఉండకుండా ఉంటుంది. ఇలా తయారు చేసిన జ్యూస్‌లో కావాలనుకుంటే కాస్త నల్ల ఉప్పు, తేనె లేదా చక్కెర కలిపి తాగవచ్చు. ఇలా తయారు చేసిన జ్యూస్‌ను మీరు రోజులో ఎప్పుడైనా సేవించవచ్చు. కానీ ఆయుర్వేద చెబుతున్న ప్రకారం ఉసిరికాయ జ్యూస్‌ను ఉదయం పరగడుపునే తాగితే మంచిది. దీంతో శరీర మెటబాలిజం పెరిగి బరువు తగ్గుతారు. అలాగే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. రోజంతా మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శోషించుకుంటుంది.

# చేవెళ్లలో ఘోర ప్రమాదం, రోడ్డుపై కూరగాయలమ్మే వారిపై దూసుకెళ్ళిన లారీ, భారీగా ప్రాణనష్టం



**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరి స్టేజ్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన కూరగాయాలు అమ్ముకునే వారిపైకి సిమెంట్ లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో స్పాట్‌లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. 20మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.
చేవెళ్లలలో ఘోర ప్రమాదం, కూరగాయలు అమ్ముకునే వారిపైకి దూసుకెళ్లిన లారీ రంగారెడ్డి జిల్లా చేవెళ్లలలో ఘోర ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన కూరగాయలు విక్రయిస్తున్న వారిపైకి లారీ దూసుకుపోవడంతో భారీగా ప్రాణనష్టం జరిగింది. చేవెళ్ల సమీపంలోని ఆలూరు రైల్వే గేటు దగ్గర కూరగాయలు అమ్మే వారిపై లారీ దూసుకెళ్లి నలుగురి దుర్మరణం పాలయ్యారు. చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన కూరగాయలు అమ్మే వారిపైకి లారీ దూసుకెళ్లింది ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. లారీ కింద క్షతగాత్రులు చిక్కుకుపోయారు.ఏపీ 29 టీబీ 0945 నంబర్ సిమెంట్ లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే వారిపైకి వెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం భారీగా పెరిగే అవకాశం ఉంది. కూరగాయాల విక్రేతల్ని ఢీ కొన్న తర్వాత లారీ అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లో ఉన్న చెట్టును ఢీకొట్టి ఆగింది. దాదాపు 20మందికి పైగా కాళ్ళు చేతులు విరిగి పోయాయి. కూరగాయలు అమ్మేవారు, కొనే వారు ఈ ఘటనలో గాయపడ్డారు.

# పాతికేళ్ల వయసులోనే కోట్లలో మోసాలు.. సెలబ్రిటీలే బాధితులు, హైదరాబాద్‌లో విశాఖ యువకుడి నిర్వాకం



**హైదరాబాద్ :**చదివింది పదో తరగతి, పాతికేళ్ల లోపు వయసు, చీటింగ్ తెలివి తేటల్లో మాత్రం ఆరితేరిపోయాడు. అధిక లాభాల పేరుతో ప్రముఖులను పెట్టుబడుల ఉచ్చులోకి దించి కోట్లలో నిలువునా ముంచేశాడు. విశాఖపట్నంకు చెందిన తొనంగి కాంతిదత్ నిర్వాకంతో పలువురు ప్రముఖులు కోట్ల రుపాయలు పోగొట్టుకున్నారు. మోసం చేయడమే లక్ష్యంగా క్రిమినల్ తెలివి తేటలతో షార్ట్‌టైమ్‌లో కోట్లు కొల్లగొట్టాడు.పదో తరగతి ఫెయిలైన తర్వాత జులాయిగా తిరిగిన కాంతిదత్ కొన్నేళ్ల క్రితం విశాఖపట్నంలో ఓ ఈవెంట్ నిర్వహించాడు. ఆ కార్యక్రమానికి కొందరు సెలబ్రిటీ లను పిలిపించాడు. ఆ తర్వాత వారితో పరి చయాలు పెంచుకున్నాడు. వారి ద్వారా పలువురు రాజకీయ, సినీ తారలతో పరిచయం చేసుకుని, వారితో ఫోటోలు దిగేవాడు. ఆ తర్వాత వారంతా తన వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టారని మరికొందరిని నమ్మించాడు. విశాఖపట్నంలో మొదట పింక్‌థాన్ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించాడు. డిజైనర్ శిల్పారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు దీనికి హాజరయ్యారు.ఈ కార్యక్రమం కోసం విశాఖపట్నానికి చెందిన శిరీ షారెడ్డి నుంచి రూ.60 లక్షలు వసూలు చేశాడు. 18ఏళ్ళ వయసులో 2018లో కుటుంబంతో పాటు హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యాడు. విశాఖలో నిర్వహించిన పింక్‌థాన్ కార్యక్రమంలో పరిచయమైన శిల్పారెడ్డితో కలిసి 'సస్టెయినబుల్ కార్ట్' పేరుతో జూబ్లీహిల్స్ కేంద్రంగా వర్యా వరణ హితమైన ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. అందులో శిల్పారెడ్డి కూడా రూ.2 కోట్లు పెట్టుబడి పెట్టింది. క్రమంగా నష్టాలు రావడంతో ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంతో శిల్పా రెడ్డి ఆ సంస్థ నుంచి బయటకు వచ్చేశారు.ఆ తర్వాత కోకాపేటలో నివాసం ఏర్పరచుకున్న కాంతిదత్ నయోమి హొటల్స్ పేరుతో జూబ్లీహిల్స్ తరువాత బంజారాహిల్స్, ఖాజాగూడ ప్రాంతాల్లో బ్రాంచీలు ప్రారంభించాడు. ఈ హొటల్స్ కోసం ఏపీకి చెందిన మాజీ మంత్రి కుటుంబంతో పాటు సినీనటుడి కుటుంబం భాగస్వాములుగా ఉన్నారని చెప్పి సౌమ్య అనే మహిళతో పాటు మరో మహిళ నుంచి రూ.1. 40 కోట్ల పెట్టుబడులు సేకరించాడు. ఆ తర్వాత బంజా రాహిల్స్, ఖాజాగూడలలో హొటల్స్ మూసేశాడు. పెట్టుబడులు పెట్టిన వారిని మోసం చేశాడు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆ తర్వాత హైదరాబాద్‌లో తృతీయ జువెలర్స్ సంస్థను నెలకొల్పాడు. సినీ నటి ఒకరు అందులో భాగస్వామిగా ఉన్నట్టు ప్రచారం చేసి హైదరాబాద్‌కు చెందిన శ్రీజా రెడ్డి, ప్రవీణ్ అనే వారిని భాగస్వాములుగా చేర్చుకుని వారి నుంచి పెట్టుబడి పేరుతో రూ.5.8 కోట్లను వసూలు చేశాడు.జువెలర్స్‌లో పెట్టుబడి పేరుతో డబ్బులు తీసుకుని కాంతిదత్ తనను మోసం చేశాడని గత ఫిబ్రవరిలో శ్రీజారెడ్డి జూబ్లీ హిల్స్ పోలీసులకు చేసిన ఫిర్యాదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచడంతో 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.నిందితుడు కాంతిదత్ పలువురు రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక కేంద్రాల నిర్వాహకులు, సినీ ప్రముఖులతో పరిచయాలు చేసుకుని వారి ద్వారా మరికొందరిని ఉచ్చులో చిక్కుకునేలా తెలివిగా నేరానికి పాల్పడినట్టు గుర్తించారు. ప్రముఖులు హాజరయ్యే పార్టీలకు హాజరయ్యేవాడని వారితో పరిచయం చేసుకుని నేరాలకు పాల్పడినట్టు విచారణలో గుర్తించారు. బ్యాంకాక్‌కు చెందిన వారితో పెట్టుబడులతో పేరుతో చర్చలు జరుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు.నిందితుడిపై ఇప్పటికే పలు పోలీస్ కేసులు ఉన్నాయి. ఈ ఏడాది జులైలో మాదాపూర్‌లో కారుతో, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి రాపిడో డ్రైవర్ రాజశేఖర్ మృతి చెందిన కేసులో కాంతిదత్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. జూబ్లీహిల్స్ పోలీసులు గత ఏడాది డిసెంబరులో ఫోర్జరీ కేసు నమోదు చేశారు. ఆ కేసులో ముందస్తు బెయిలు పొందాడు.మోసాలు చేసి సంపాదించిన డబ్బుతో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 82లో దాదాపు రూ.5.8 కోట్ల విలువైన ఇల్లు కొనుగోలు చేసి అక్కడే నివాసం ఉంటున్నట్టు గుర్తించారు. పెట్టుబడుల పేరుతో వసూలు చేసిన డబ్బులతో విలాసవం తంగా జీవిస్తున్నట్టు గుర్తించారు. బాధితుల ఫిర్యాదుల ఆధా రంగా నిందితుడిపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు పోలీసులు తెలి పారు. నిందితుడు చెప్పుకున్న ప్రముఖులు అతని ఆర్థిక లావా దేవీలతో తమకు సంబంధం వివరించారు.

# ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్.. అసలు ఏం జరిగింది?



**హైదరాబాద్ :**తెలతెల్లవారంగా తుపాకీ మోతలతో ఏటూరునాగారం అడవులు దద్దరిల్లాయి. ఏం జరిగిందో.. ఎట్ల జరిగిందో.. పుల్లెల తోగు ఇసుక రక్తంతో ఎర్రగా మారింది. క్షణాల్లోనే ఏడుగురు మావోయిస్టులు నేలకొరిగారు. ములుగు జిల్లా చల్పాక సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. దీని గురించి 10 కీలక విషయాలు.ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్‌ములుగు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉలిక్కిపడింది. ఏకంగా ఏడుగురు మావోయిస్టులు పోలీస్ బలగాల చేతిలో హతమయ్యారు. ఆదివారం తెల్లవారకముందే.. పచ్చని అడవుల్లో తుపాకీ తూటాలు గర్జించాయి. మావోయిస్టుల శరీరాన్ని చీల్చుకుంటూ వెళ్లాయి. ఏటూరునాగారం మండలం చల్పాక పంచాయతీ పోలకమ్మ వాగు అటవీ ప్రాంతం పుల్లెల తోగు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. అసలు ఎన్‌కౌంటర్ ఎలా జరిగింది.. ఎప్పుడు ఏమయ్యిందో ఓసారి చూద్దాం.10 ముఖ్యమైన అంశాలు..1.శనివారం సాయంత్రం 6 గంటలకు గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ కోసం పోలకమ్మ అటవీ ప్రాంతంలోకి వెళ్లారు.2.ఆదివారం తెల్లవారు జామున 5:30 గంటల నుంచి 6:18 గంటల మధ్య పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి.3.ఉదయం 7:10 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిన విషయం బయటకు వచ్చింది.
4.ఉదయం 10:33 గంటలకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఎన్‌కౌంటర్ జరిగిన స్థలానికి వెళ్లారు.
5.మధ్యాహ్నం 2:10 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి ఎస్పీ బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు.
6.రాత్రి 11:35 గంటలకు మావోయిస్టుల మృతదేహాలను ఏటూరునాగారంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
7.శనివారం రాత్రి వరకు ప్రత్యేక పోలీసు బలగాలు సుమారు 300 మంది అటవీ ప్రాంతంలోకి వెళ్లినట్లుగా అక్కడి ప్రజలు చెబుతున్నారు.
8.ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం మండలాల తహసీల్దార్లు ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మృతులకు శవ పంచానామా చేశారు. ఒక్కొక్కరి కిట్ బ్యాగులు పరిశీలించారు. భద్రు కిట్ బ్యాగులో రూ.46 వేల నగదు దొరికినట్టు సమాచారం.9.ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మావోయిస్టుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. మావోయిస్టులు సేద తీరిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో ఇద్దరవి, మరో నలుగురివి 600 మీటర్ల దూరంలో కనిపించాయి. జమున మృతదేహం కిలో మీటరు దూరంలో పడి ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో వంట సామగ్రి, విప్లవ సాహిత్యం చిందరవందరగా పడిపోయాయి.
10.పీఎల్‌జీఏ వారోత్సవాలకు ముందే మావోయిస్టు పార్టీకి తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. ఇవాళ్టి నుంచి 8వ తేదీ వరకు వారోత్సవాలను జరిపేందుకు రాష్ట్ర కమిటీ ప్రకటన విడుదల చేసింది. దీనికి ఒక రోజు ముందే మారింది.

# నిరసనలతో ప్రజలు ఇబ్బందులుపడొద్దు.. రైతు నేతలకు 'సుప్రీం' సూచన..!

**హైదరాబాద్ :**నిరసనల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుకూడదని రైతు నేత జగ్జీత్ సింగ్ దల్వాల్‌తో పాటు రైతులకు సుప్రీంకోర్టు సూచించింది. హైవేలను దిగ్భంధించొద్దని.. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా నిరసన తెలుపుతున్న రైతులను ఒప్పించండని రైతు నేతలకు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. రైతునేత జగ్జీత్ సింగ్ దల్వాల్ సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ బెంచ్ విచారణ చేపట్టింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కుందన్న బెంచ్ పేర్కొంది. రైతులు లేవనెత్తిన సమస్యలను కోర్టు గుర్తించిందని.. వాటిని పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుతంగా నిరసనలు నిర్వహిచ్చవ్చని.. కానీ, ప్రజలకు అసౌకర్యం కలిగించకూడదని పిటిషనర్ దల్లెవాల్ తరపు న్యాయవాదికి ధర్మాసనం చెప్పింది. రైతుల నిరసన సరైనదా? తప్పా? అన్న దానిపై తాము వ్యాఖ్యానించడం లేదని చెప్పింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చట్టం ప్రకారం శాంతియుతంగా నిరసనలు నిర్వహించేందుకు దల్లేవాల్ నిరస నకారులను ఒప్పించగలరని అన్నారు. ప్రస్తుతం తాము దల్లేవాల్ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోవడం లేదని.. అయితే తర్వాత సంప్రదించవచ్చని ధర్మాసనం పేర్కొంది.ఇదిలా ఉండగా.. నవంబర్ 26 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరీ సరిహద్దులో రైతు నేత జగ్జిత్ సింగ్ దలెల్వాల్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన విసయం తెలిసిందే. అయితే, ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన కొద్ది గంటలకే పోలీసులు బలవంతంగా ఆయనను దీక్షను భగ్నం చేసి లూథియానాలోని ఆసుపత్రికి తరలించారు. గత శుక్రవారం ఆయన ఆసుప్రతి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నవంబర్ 30న మళ్లీ ఖనౌరీ సరిహద్దులకు చేరుకొని నిరసన ప్రారంభించారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపించారు. ఎంఎస్‌పీకి చట్టపరమైన హామీతో పాటు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాల్సిందేనన్నారు. రైతులు, రైతు కూలీలకు పింఛన్లు, రుణమాఫీ, భూసేకరణచట్టం 2013 పునరుద్ధరణ, గతంలో నిరసనలో చనిపోయిన రైతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చకు తేదీలు ఖరారు



**హైదరాబాద్ :**పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చకు విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే వారం రాజ్యాంగంపై చర్చకు లోక్‌సభ రాజ్యసభ ఎంపీలందరూ అంగీకరించారు. ఇవాళ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం రాజ్యాంగంపై చర్చ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ప్రకటించారు. లోక్‌సభలో డిసెంబర్ 13, 14 తేదీల్లో, రాజ్యసభలో 16, 17 తేదీల్లో రాజ్యాంగంపై చర్చ జరుగుతుందని స్పష్టం చేశారు. చర్చ అనంతరం రాజ్యాంగంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నట్లు తెలిసింది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చలూ జరగడం లేదు. ఉభయసభల్లో నిత్యం వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఎలాంటి చర్చలూ జరగకుండానే వాయిదాలు పడుతుండటంపై విపక్ష కూటమి ఎంపీలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అదానీ వ్యవహారం, మణిపూర్ పరిస్థితి, సంభాల్ ఘటన, అజ్మేర్ ఘటన, నిరుద్యోగం మొదలైన అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని, కానీ ప్రభుత్వానికి మాత్రం వీటిపై చర్చ ఇష్టంలేదని విమర్శిస్తున్నారు. వీటితోపాటు రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రెండు రోజులపాటు రాజ్యాంగంపై ప్రత్యేకంగా చర్చ చేపట్టాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని, అందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినా ఎప్పుడు చర్చ చేపడుతారనే విషయం మాత్రం ఇంకా వెల్లడించలేదని జైరామ్ రమేష్ మండిపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజ్యాంగంపై చర్చకు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది.

# డివైడర్ పైనుంచి జంప్ చేసిన కారు.. తర్వాత ఏం జరిగిందంటే?



**అహ్మదాబాద్:** మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు డ్రైవ్ చేశాడు. ఆటోను తప్పించబోయి వేగంగా డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో గాల్లోకి లేచిన ఆ కారు అవతల రోడ్డులోకి జంప్ చేసింది. ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. దానిపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం అర్ధరాత్రి వేళ నరోడా-దేహ్‌గామ్ రోడ్డులో హ్యుందాయ్ క్రెటా కారు వేగంగా ప్రయాణించింది. ముందున్న ఆటోను ఓవర్ టేక్ చేసేందుకు కారు డ్రైవర్ ప్రయత్నించాడు.కాగా, ఆ కారు అదుపుతప్పింది. డివైడర్ పైనుంచి దూకి అవతల రోడ్డులోకి వెళ్లింది. కొన్ని సెకన్లు గాలిలో ఉన్న ఆ కారు ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. దానిపై ప్రయాణించిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి మరణించారు.మరోవైపు ఇది చూసి స్థానికులు షాక్ అయ్యారు. వెంటనే కారు వద్దకు వెళ్లారు. కారును ర్యాష్‌గా డ్రైవ్ చేసిన డ్రైవర్ గోపాల్ పటేల్‌ను పట్టుకుని కొట్టారు. ఈ ప్రమాదం గురించి తెలిసి అక్కడకు చేరుకున్న పోలీసులకు అతడ్ని అప్పగించారు.కాగా, కారు డ్రైవర్ గోపాల్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడ్ని అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులను 26 ఏళ్ల అమిత్ రాథోడ్, 27 ఏళ్ల విశాల్ రాథోడ్‌గా గుర్తించారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# డ్యూటీలో చేరేందుకు వెళ్తూ.. తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన యువ ఐపీఎస్ అధికారి



**హైదరాబాద్ :**శిక్షణ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరేందుకు వెళ్తున్న ఓ ఐపీఎస్ ఆఫీసర్ మృత్యువు వెంటాడింది. రోడ్డు ప్రమాదంలో సదరు ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయాడు. విధుల్లో చేరాల్సిన అతను విగతజీవిగా మార్చురీలో చేరాడు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది.మధ్యప్రదేశ్‌కు చెందిన హర్ష వర్ధన్ (26) సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఎంచుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## పార్లమెంట్‌లో చర్చ జరగడం ప్రభుత్వానికి ఇష్టం లేదు : జైరామ్ రమేష్




**హైదరాబాద్ :** పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులవుతున్నా.. ఎలాంటి చర్చ లేకుండా ఉభయసభలు నిత్యం వాయిదా పడుతు ండటంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అసంతృప్తి వ్యక్తంచే శారు. ప్రతిరోజు సభలను ఎందుకు వాయిదా వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి చర్చలు జరపకు ండా నే ఉభయ సభలు వాయిదా పడుతుండటానికి బాధ్యులు ఎవరని జైరామ్ రమేష్ మండిపడ్డారు. ఇందుకు కచ్చితంగా ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. అదానీ వ్యవహారం, మణిపూర్ పరిస్థితి, సంభాల్ ఘటన, అజ్మేర్ ఘటన, నిరుద్యోగం మొదలైన అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని,
కానీ ప్రభుత్వానికి మాత్రం వీటిపై చర్చ ఇష్టంలేదని విమర్శించారు. ఉభయ సభలకు తాము ఇచ్చిన నోటీసుల గురించి ప్రభుత్వం కనీస ప్రస్తావన కూడా చేయడంలేదని, తమ నాయకులకు కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వడం లేదని జైరామ్ రమేష్ అన్నారు. నేటికి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులు అవుతోందని, అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్చ లేకుండా సభాకార్యకలాపాలు తుడిచి పెట్టుకుపోయాయని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రెండు రోజులపాటు రాజ్యాంగంపై ప్రత్యేకంగా చర్చ చేపట్టాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని, అందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపినా ఎప్పుడు చర్చ చేపడుతారనే విషయం మాత్రం ఇంకా వెల్లడించలేదని జైరామ్ రమేష్ అన్నారు. తన 20 ఏళ్ల రాజకీయ జీవితంలో పార్లమెంట్‌లో చర్చ జరగకూడదని ప్రభుత్వం కోరుకోవడాన్ని తొలిసారి చూస్తున్నానని ఆయన చెప్పారు.

## డిప్యూటీ సీఎం రేస్‌లో లేను.. అవన్నీ ఊహాగానాలే : షిండే కుమారుడు



**ముంబై:** డిప్యూటీ సీఎం రేస్‌లో తాను లేనని మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే స్పష్టం చేశారు. దీని గురించి వస్తున్న పుకార్లను ఆయన కొట్టిపారేశారు. అధికారంపై తనకు ఎలాంటి కోరిక లేదని, తాను ఏ మంత్రి పదవి రేసులో లేనని అన్నారు. సోమవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఆలస్యం గురించి ప్రస్తావించారు. దీనిపై చాలా పుకార్లు ఉన్నాయని అన్నారు. 'ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అనారోగ్య కారణాలతో రెండు రోజులు గ్రామానికి వెళ్లి విశ్రాంతి తీసుకున్నారు. కాబట్టి పుకార్లు విజృంభించాయి. ఉప ముఖ్యమంత్రిని నేనే అనే వార్తలు గత రెండు రోజులుగా వ్యాపిస్తున్నాయి. అందులో ఎలాంటి నిజం లేదు. డిప్యూటీ సీఎం పదవికి సంబంధించిన వార్తలన్నీ నిరాధారమైనవి' అని పేర్కొన్నారు. కాగా, లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్ర ప్రభుత్వంలో మంత్రి అయ్యే అవకాశం తనకు వచ్చిందని శ్రీకాంత్ షిండే తెలిపారు. అయితే పార్టీ కోసం పని చేయాలని భావించి మంత్రి పదవిని నిరాకరించినట్లు చెప్పారు. అధికారంలో ఉండాలనే కోరిక తనకు ఎప్పుడూ లేదన్నారు. 'రాష్ట్రంలో మంత్రి పదవి రేసులో నేను లేనని మరోసారి స్పష్టం చేస్తున్నా. నా లోక్‌సభ నియోజకవర్గం, శివసేన కోసం మాత్రమే నేను పని చేస్తా' అని అన్నారు.

## పార్లమెంట్ సమావేశాల వేళ ఇండియా కూటమి ఎంపీల కీలక మీటింగ్.. తృణమూల్ డుమ్మా



**హైదరాబాద్ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అదానీ అంశం, యూపీలోని సంభల్ హింసాకాండ ఘటనలు కుదిపేస్తు న్నాయి. ఈ అంశాలపై చర్చకు విపక్షాలు పట్టు పడుతుండటంతో ఉభ యసభల్లో వాయిదాల పర్వం కొనసా గుతోంది. ఈ నేపథ్యంలో ఇవాళ విపక్ష ఇండియా కూట మిలోని పార్టీలకు చెందిన ఎంపీలు సమావే శమయ్యారు అయితే, ఈ కీ మీటింగ్‌ను కూటమిలో భాగంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ దాటవేసింది. సోమవారం పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో ఎంపీలంతా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఉభయసభల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎదుర్కొనే వ్యూహంపై తీవ్రంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే, ఈ కీ మీటింగ్‌కు తృణమూల్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత, మణిపూర్ అంశం సహా ఆరు కీలక అంశాలను మాత్రమే పార్లమెంట్‌లో లేవనెత్తాలనుకుంటున్నట్లు ఆ పార్టీ (తృణమూల్) వర్గాలు తెలిపాయి. కానీ కాంగ్రెస్ మాత్రం అదానీ వ్యవహారంపై మాత్రమే ఒత్తిడి చేయాలనుకుంటోందని.. దీంతో నేడు ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశానికి హాజరుకావడం లేదని ఆ పార్టీ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. తమ ప్రధాన అంశాలు ఎజెండాలో లేనప్పుడు సమావేశానికి హాజరు కాబోమని తృణమూల్ నేతలు స్పష్టంగా తెలి పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

## సజ్జల భార్గవరెడ్డి సుప్రీంకోర్టు షాక్.. ఏమైనా ఉంటే హైకోర్టులోనే చెప్పుకోవాలని హితవు



**హైదరాబాద్ :** వైసీపీ సోషల్‌మీడియా ఇన్‌చార్జి సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టు షాకిచ్చింది. ఆయన వేసిన పిటిషన్‌ను స్వీకరించేందుకు నిరాకరించింది. విజ్ఞప్తులు ఏవైనా ఉంటే హైకోర్టు ముందే చెప్పుకోవాలని స్పష్టం చేసింది. సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెట్టారనే ఆరోపణలతో నమోదైన కేసుల్లో తనపై ఉన్న ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని సజ్జల భార్గవరెడ్డి ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సోమవారం అత్యున్నత ధర్మస్థానం విచారణ చేపట్టింది. సజ్జల భార్గవరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, ఏపీ ప్రభుత్వం తరఫున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. పాత విషయాలకు కొత్త చట్టాల ప్రకారం కేసులు పెడుతున్నారని కపిల్ సబల్ సుప్రీంకోర్టు ముందు విన్నవించారు. అయితే చట్టాలు ఎప్పటివి అనేది కాదని, మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకోవాలని లూథ్రా వాదించారు. ఈ వ్యహారంలో భార్గవ రెడ్డినే కీలక సూత్రధారి అని చెప్పుకొచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. సజ్జల దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. విజ్ఞప్తులు ఏవైనా ఉంటే ఏపీ హైకోర్టులోనే విన్నవించుకోవాలని సూచించింది. ఇందుకోసం రెండు వారాల సమయం ఇచ్చింది. ఈలోపు సజ్జల భార్గవరెడ్డిని అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించింది. రెండు వారాల తర్వాత మధ్యంతర రక్షణను పొడిగించాలా? వద్దా అనే అంశంపై ఏపీ హైకోర్టునే నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది.

# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని వాజేడు ఎస్సై హరీశ్ ఆత్మహత్య, ప్రేమ వ్యవహారమే కారణం?

ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీశ్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎస్సై ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సై హరీశ్ గత కొద్ది రోజులుగా ఒత్తిడికి గురైనట్టు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఆదివారం సాయంత్రం విధులకు వెళు తున్నట్టు చెప్పి ఓ రిసార్టుకు చేరుకున్నారు. రాత్రి తన గదిలో తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. విధి నిర్వహణలో ఒత్తిడితోనే ఆత్మహత్యకు పాల్పడినట్టు మొదట ప్రచారం జరిగింది. హరీశ్ ఆత్మహత్యకు ఉన్నతాధికారుల వేధింపులే కారణమని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. గత వారం వాజేడులో మావోయిస్టుల దాడిలో అన్నదమ్ములు మృతి చెందారు. పోలీస్ ఇన్‌ఫార్మర్ల పేరుతో ఇద్దరిని నరికి చంపడంతో వాజేడు ఎస్సైపై ఉన్నతాధికారులు ఒత్తిడి పెంచినట్టు చెబుతున్నారు. పోలీసుల విచారణలో ప్రేమ వ్యవహారంలో ఒత్తిడి వల్లే హరీశ్ ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన హరీశ్ వాజేడు ఎస్సైగా పనిచేస్తున్నారు. గత రాత్రి ప్రియురాలితో కలిసి రిసార్ట్‌కు వచ్చినట్టు గుర్తంచారు. హరీశ్‌కు ఇటీవల కుటుంబ సభ్యులు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. మరోవైపు మరో యువతితో ప్రేమ వ్యవహారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు చెబుతున్నారు. హరీశ్ ఆత్మహత్యకు ఉన్నతాధికారుల ఒత్తిడి కారణమని మొదట ప్రచారం జరిగింది. ఆ తర్వాత ప్రేమ వ్యవహారంగా మలుపు తిరిగింది. ఏమి జరిగిందంటే ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో ఉంటున్న ఉయిక రమేశ్ పేరూరు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తుండేవాడు. అతని తమ్ముడు ఉయిక అర్జున్ స్థానికంగా పశు



వులను మేపుకుంటూ ఉండేవాడు. కాగా ఉయిక అర్జున్ కొద్దిరోజులుగా ఇన్ ఫార్మర్ గా మారి పోలీసులకు సమాచారం చేర వేస్తున్నట్లు మావోయిస్టులు అనుమానించారు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కొంతమంది మావోయిస్టులు గ్రామంలోకి చొరబడి ఉయిక రమేష్ తో పాటు ఉయిక అర్జన్ ను వేట గొడ్డళ్లతో దారుణంగా హత్య చేశారు. దీంతో ములుగు జిల్లాలో కలకలం చెల రేగింది. విషయం తెలుసుకున్న పోలీసు వర్గాల్లో కూడా అలజడి మొదలైంది. లేఖ విడుదల చేసిన మావోలుఅన్నదమ్ములను హత్య చేసిన అనంతరం భారత కమ్యూనిస్ట్ మావోయిస్ట్ పార్టీ వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు. దాని సారాంశం ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఉయికె అర్జున్ గ్రామంలో ఉంటూ పోలీస్ ఇన్ ఫార్మర్ గా మారాడు. అతను వాజేడు మండలంలో ఉంటున్నాడు. అతను షికారు పేరుతో చేపల వేటతో పాటు పశు వులను మేపే పేరుతో అడవికి వెళ్లి అంతా తిరిగేవాడు. అక్కడ మావోయిస్టుల దళం మకాంలు, కదలికలు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తున్నట్టు మావోయిస్టు పార్టీ నేతలకు అనుమానం కలిగింది. దీంతో పద్ధతి మార్చుకోవాల్సిందిగా చెప్పినా వినడం లేదని పేర్కొంటూ.. అదే కారణంతో ఉయికె అర్జున్ ను ఖతం చేస్తున్నాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ఉలిక్కిపడిన ములుగుఉయికె అర్జున్ ను హతమార్చేందుకు మావోయిస్టులు అతడిని తీసుకెళ్లగా.. అడ్డుకునేందుకు వెళ్లిన అన్న రమేష్ ను కూడా మావోలు గొడ్డలి వేటుతో హత మార్చారని స్థానికులు చెబుతున్నారు. కాగా ఇద్దరు అన్నదమ్ముల హత్యతో ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడగా.. పోలీసులు అలర్ట్ అయ్యారు. గ్రామంలో పోలీసులు మోహరించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్థానికులు ఎవరూ భయాందోళనకు గురి కావొద్దని సూచిస్తున్నారు. కాగా జిల్లాలో కొద్దిరోజులుగా మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందగా.. ఇప్పటికే నిఘా పెంచారు. అయినా గురువారం అర్ధ రాత్రి అన్న దమ్ముల హత్య జరగడంతో రాష్ట్రంలో మావోయిస్టులు మరోసారి ఉనికి చాటుకున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఈ ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలకు సూచిస్తున్నారు.
మావోయిస్టు హత్యల తర్వాత వాజేడు పోలీస్ సిబ్బందిపై పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే ఎస్సై హరీశ్ ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని ప్రచారం జరుగుతోంది.

# డేంజర్ బెల్స్.. కాలుష్యం కోరల్లో హైదరాబాద్.. ఈ ప్రాంతాల్లో మరీ ఎక్కువ!



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యం పెరుగుతోంది. తాజాగా.. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా విడుదల చేసింది. దీని ప్రకారం వివిధ ప్రాంతాల్లో మోడరేట్, పూర్ ఎయిర్ క్వాలిటీ ఉంది. నవంబర్ మెలలో గాలి నాణ్యత గణనీయమైన హెచ్చుతగ్గులు నమోదైనట్టు కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. నగరంలోని సనత్‌నగర్ ప్రాంతంలో గాలి నాణ్యత బాగా క్షీణించిందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి స్పష్టం చేసింది. నవంబర్ 30న పూర్ ఎయిర్ క్వాలిటీ నమోదైంది. మరోవైపు జూ పార్క్ ప్రాంతంలో నవంబర్ 28, 29, 30 తేదీల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో వరుసగా 167, 167, 163 నమోదైంది. ఈ గణాంకాలు మోడరేట్ కేటగిరీ కిందకు వస్తాయని అధికారులు చెబుతున్నారు. అటు బొల్లారం పారిశ్రామిక జోన్, ఇక్రిసాట్ పటాన్‌చెరు, న్యూ మలక్‌పేట్, సోమాజిగూడ, సెంట్రల్ యూనివర్శిటీ, రామచంద్రపురం, నాచారం, ఈసీఐఎల్, కాప్రా, కోకాపేట్, కొంపల్లి మున్సిపాలిటీ, ఐఐటిహెచ్ సహా అనేక ఇతర ప్రదేశాల్లో మోడరేట్ గణాంకాలే నమోదయ్యాయి. గత సంవత్సరంతో పోల్చితే.. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యత క్షీణించిందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి స్పష్టం చేసింది. ఎయిర్ క్వాలిటీ ఇలా.. 0–50: బాగుంది50–100: మితమైన కాలుష్యం100–200: పూర్ ఎయిర్200–300: అనారోగ్యకరమైనది300–400: తీవ్రమైన కాలుష్యం400–500ం: ప్రమాదకరమైన కాలుష్యంఅందరి బాధ్యత..భవిష్యత్తు తరాల మనుగడకు ఇబ్బంది లేకుండా పర్యావరణాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని.. మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు, జాతీయ కాలుష్య నియంత్రణ రోజు సందర్భంగా.. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేశారు. ఈ ఏడాది 'స్వచ్ఛమైన గాలి, పచ్చని భూమి–సుస్థిరమైన జీవనం వైపు అడుగు' అనే నేపథ్యంతో కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్టు ప్రకటించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆంధ్వర్యంలో కాలుష్య నియంత్రణ రోజును నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటుతూ, పర్యావరణ అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు.. ఈ జిల్లాలకు అలర్ట్.. స్కూళ్లకు సెలవు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని.. వాతావరణ శాఖ వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానలు పడే ఛాన్స్ ఉందని అంచనా వేసింది. ఫెంగల్ తుపాను క్రమంగా బలహీనపడి, తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని స్పష్టం చేసింది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో సోమవారం వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదివారం రాత్రి పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసింది. డిసెంబర్ 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తారు



వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఏపీలో భారీ వర్షాలు.. ఫెంగల్ తుపాను ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. సోమవారం కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లు, కాలేజీలకు సెలవు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో కలెక్టర్ ముందస్తుగా సెలవు ఇచ్చారు. నెల్లూరు, తిరుపతి, వైఎస్ఆర్ జిల్లాల్లోనూ విద్యాసంస్థలకు సెలవు ఇవ్వాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. రెండు రోజులుగా ఏపీపై వరుణుడు ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఫెంగల్ తుపాను ప్రభావం ప్రధానంగా తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య, బాపట్ల జిల్లాలపై పడింది. భారీ వర్షాల కారణంగా.. రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన పంట తుపాను పాలైంది.

# గోషామహల్ స్టేడియంలో కొత్తగా ఉస్మానియా హాస్పిటల్.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని గోషామహల్ స్టేడియంలో కొత్తగా నిర్మించబోయే ఉస్మానియా హాస్పిటల్, పరిసరాల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. ఉస్మానియా ప్రస్తుత ఆసుపత్రిని అక్కడి నుంచి మార్చి.. గోషామహల్ స్టేడియంలో కొత్తగా నిర్మించనున్నారు.



ఈ నేపథ్యంలో సంబంధిత ప్రణాళికలపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి ప్రధానంగా మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలని, రహదారుల విస్తరణకు వెంటనే సర్వే పనులను ప్రారంభించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఆ విషయంలో అన్ని శాఖలతో సమన్వయం కోసం పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన నియమించారు.

న్యూస్-9
తెలుగు దినపత్రిక

## మానవత్వంతో ఏకుల ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం కే యం పి యువత

**కొండమ ల్లేపల్లి.**
కొండమల్లేపల్లి మం డల పరిధిలోని కొంతమంది యువకులు కే యం పి హెల్పింగ్గ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశారు. ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ చేయూత నిస్తూ, మానవత్వంతో ఆర్థిక సహాయ%శీ% అందజేశారు. ఇ టీవల మండల పరిధిలోని డిఎం కుంటకు చెందిన ఏకుల ప్రసాద్ అనే ఆర్టిస్ట్ చెట్టుపై నుండి ప్రమాద వశాత్తు కింద పడడంతో కాలు విరిగింది.దీంతో అ తడు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు.విషయం తెలుసుకున్న కేఎంపి హెల్పిం గ్ హ్యాండ్ వెల్ఫేర్ సొసైటీ సబ్యులు సొసైటీ ఆధ్వ ర్యంలో సేకరించిన 15000 రూపాయలను సోమ వారం ప్రసాద్ ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సంద ర్భంగా సొసైటీ నిర్వాహకులు మాట్లాడుతూ కొంత మంది మిత్రుల సహకారంతో డబ్బులను పోగు చే సి ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ తమ వంతుగా చేయూతనిచ్చేందుకు కృషి చేస్తు న్నామ న్నారు.మునుముందు మరెన్నో సేవా కార్యక్రమా లు చేసేందుకు ముందు ఉంటామన్నారు.ఈ కార్య క్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరు కొండ రాము ,విప్పలపల్లి జితేందర్ యాదవ్,కూన భానుచందర్, హెల్త్ ఫార్మసీ నిర్వాహకులు మల్లికం టి అంజనేయులు,నద్ర వెంకటేష్,రమేష్, రాజు, ఆ డెపు సతీష్,దండు రవి,గ్యార యాదగిరి తదితరు లు పాల్గొన్నారు.

## ఎన్నిసార్లు దాడులు జరిపిన ఆగని - కల్తీ కల్లు దందా

**- గ్రామాల్లో విచ్చలవిడిగా - కల్తీ కల్లు విక్రయాలు...**
**- ప్రాణాంతక మత్తుపదార్థాలతో తయారీ**
**- జిల్లాలో అనుమతులు లేని - కల్లు దుకాణాలే అధికం**
**- మామూళ్ల మత్తులో - దుకాణాల పై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు**



**వికారాబాద్ డిసెంబర్ 3 :** వికారాబాద్ జిల్లాలో జోరుగా కల్తీకల్లు విక్రయాలు నిషేధిత మత్తు పదార్థాలతో తయారు చేసిన కల్తీ కల్లు కష్టజీవులను కాటేస్తోంది, ఏళ్ల తరబడి కృత్రిమ కల్లు తాగుతున్న వారంతా ఎముకలు గూడులా, జీవచ్ఛవంలా తయారవుతున్నారు. క్లోరోఫాం, అల్ఫాజోలం.. డైజోఫాం.లతో తయారుచేసిన కల్తుకల్లు తాగి బానిసల్లా మారుతున్న ప్రజలు.ప్రజల శారీరక శ్రమను తీర్చాల్సిన కల్లు కలుషితమై ప్రజల ప్రాణాలను హరిస్తోంది. అంతే కాకుండా శరీరంలోని అవయవాలను దెబ్బతీస్తోంది.కూలీనాలి చేసుకుని కుటుంబం వెళ్లదీసుకునే పేదలు ఆసుపత్రుల పాలయ్యేలా ఆర్థికంగా మరింత చితికిపోయేలా చేస్తోంది.ఇందుకు కల్తీ కల్లు వ్యాపారుల అత్యాశ ఓ కారణం..

**– పలు రకాల మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ..**
జనాన్ని మత్తులో చిత్తు చేసేందుకు కల్లులో అల్ఫాజోలం, డైజోఫామ్, క్లోరో హైడ్రేడ్ లాంటి ప్రమాదకరమైన మత్తు ప దార్థాలను ఉపయోగిస్తూ వ్యాపారులు కల్తీ కల్లును తయా రు చేస్తున్నారు. గతంలో కల్తీ కల్లు తయారీలో వ్యాపారులు డైజోఫామ్ క్లోరోహైడ్రేడ్ లాంటి మత్తు పదార్థాలను ఉప యోగించేవారు. వీటి లభ్యత తగ్గడం.. ధర ఎక్కువగా ఉండ డంతో ఇటీవలి కాలంలో అల్ఫాజోలం అనే మత్తు మందు ను ఎక్కువగా ఉపయోగించి కల్లును తయారు చేస్తున్నారు.

**– కొన్నింటికే అనుమతులు...**
వికారాబాద్ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కల్లు దుకాణాలు కొనసాగుతున్నాయి. ఒక గ్రామంలో ఒకటి లేదా రెండు కల్లు దుకాణాలకు అనుమతులు ఉండగా అనుమతులు లేకుండా మరికొన్ని కొనసాగుతున్నాయి.పుట్టుక నుంచి చావు వరకు అనేక సందర్భాల్లో గ్రామీణ ప్రాంతాల్లో కల్లు... పేదల బలహీనతను ఆసరాగా చేసుకున్న కల్లు వ్యాపారులు తమ ఇష్టానుసారంగా కల్లు దుకాణాలు తెరిపిస్తూ విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు.అనుమతులు లేకుండానే కల్లు దుకాణాలు కొనసాగుతున్నాయంటే ఎక్సైజ్ శాఖ పనితీరు ఏ విధంగా ఉందనేది స్పష్టమవుతోంది.

**– కల్లు దుకాణాలపై నిఘా కరువు**
జిల్లాలోని కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువవుతోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాల అధికారులు కల్లు దుకాణాలలో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా'మాములు'గానే తీసుకుంటున్నారు. ఎక్సైజ్ నిఘా విభాగం అధికారులు దాడులు చేస్తున్న సమయంలో కల్లు దుకాణాల్లో క్లోరోహైడ్రేట్, అల్ఫాజోలం వంటి మత్తు పదార్థాలు లభ్యమవుతుండడం స్థానిక సర్కిల్ ఎక్సైజ్ పోలీసుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు సర్కిల్ కార్యాలయాల అధికారులను, సిబ్బందిని అలర్ట్ చేసి కల్లు దుకాణాలపై ఎ ప్పటికప్పుడు దాడులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి.** ప్రజా పాలన విజ యోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎ మ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నేడు దేవరకొండ ప ట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో నిర్వహిం చిన స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి పథకాల ద్వారా 140కోట్ల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.మహిళా సాధికరతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాజంలో పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పి స్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ అన్నారు.గతంలో కాం గ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల్లోని మహిళలకు వడ్డీలేని రుణాలు,ఇందిరమ్మ గృహాలను మహిళల పేరిట మంజూరు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసి మహిళలకు అన్యాయం చేసిందని తెలిపారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,మహిళల పేరిట ఇందిరమ్మ గృహాలమంజూ రును పునరుద్ధరించిందని చెప్పారు.సాంకేతిక కారణాలతో రుణాలు మాఫీ కానీ రైతుల ఖాతాలో రూ.2,747.67 కోట్లు విడుదల చేశామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజాస్వామ్యా న్ని పాతరేసిందని ధ్వజమెత్తారు.కనీసం సచివాలయానికి కూడా రాకుండా నియంత పాలన సాగిం చారని మండిపడ్డారు.రాష్ట్రాన్ని దుర్మార్గంగాపాలించడం వల్లే బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లాలో అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని ఎమ్మెల్యే విమర్శించారు.ఆ అప్పులపై నెలకు రూ .6 వేల కోట్ల వడ్డీలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.దుర్భర ఆర్థిక పరిస్థితుల్లోనూ అన్నదాతలకు రుణమాఫీ,సన్నాలకు బోనస్ ఇవ్వడంతో పాటు రైతులను నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ బా లు నాయక్ తెలిపారు. ఇది రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, దొంతం అలివేలు సంజీవ రెడ్డి మున్సి పల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెం ట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, %ఞాజం% చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,కొంద్ర శ్రీశైలం యాద వ్,మాజీ జడ్పీటీసీలు అరుణ సురేష్ గౌడ్, బుజ్జీ లచ్చిరాం నాయక్,పలువురు మండల ఎంపీపీలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,భవాని పవన్ కుమార్ ,పార్వతి చందు నాయక్, బిక్కు నాయక్,బ్లాక్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వేంకటేశ్వర్ రావు, చందంపేట మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాం సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచులు పాప నాయక్,రంగయ్య గౌడ్,లక్ష్మీ, మాజీ ఎంపీటీ సీలు గౌతమి,గడ్డం వెంకటయ్య, యువ నాయకు లు బాబు రామ్ నాయక్,%ౣణ% శేఖర్ రెడ్డి,%=ణా% రమ ణా రెడ్డి,%ౠరా% లు,మహిళా సంఘం అధ్యక్షురాలు ,నియోజక వర్గ మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జ్ ):** ప్రజలు రైతులు పులుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కౌటాల ఎస్ఐ మధుకర్ అధ్వర్యంలో ఆటోకు మైక్ సెట్ కట్టుకోని పులులు సంచరిస్తున్నందున ప్రజలకు తగు సూచన చేస్తున్నారు.కొమురం భీం జిల్లా వ్యాప్తంగా పెద్ద పులులు దాడులు చేయడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా ఒంటరిగా చేన్లలోకి వెళ్ళవద్దు అని పోలీసులు ఆటోలకు మైకు కట్టుకోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.
పులులు సంచరిస్తున్నందున చేన్లలోకి వెళ్ళేవాల్లు తప్పకుండా ఒక కర్ర తీసుకొని వెళ్ళాలని అందరూ జాగ్రత్తగా ఉండాలని, ఊరు వాడా తిరుగుతూ మైక్ సెట్ పట్టుకోని ప్రజలకు రైతులకు వివరిస్తూ తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు చేస్తున్నారు.

## అడవిలో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### కొల్లాపూర్ అటవీ క్షేత్ర అధికారి చంద్రశేఖర్ వెల్లడి



**కొల్లాపూర్ డిసెంబర్ 2::** కొల్లాపూర్ అటవీ రేంజ్ పరిధిలో అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కొల్లాపూర్ రేంజ్ అధికారి చంద్ర శేఖర్ న రా చిం చా రు. సో మ వా రం పట్టణంలోని అటవీ టింబర్ డిపో లో అటవీ సిబ్బంది కి అడవుల్లో అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.కొల్లాపూర్ రేంజ్ పరిధిలో అటవీ ఏరియాల లో ఉన్న అన్ని గ్రామాల్లో ముక్కిడి గుండం, మొల్లచింత పల్లి, నార్లపూర్, గేమ్యానాయక్ తండా, ఎల్లూరు, అమరగిరి, సోమశిల, ఎత్తం గ్రామల్లో ప్రజలకు అవగహన కార్యక్రమం చేపట్టుటకు ప్రత్యేక్య కార్యక్రమం చేపట్టునట్లు తెలిపారు.. అటవీ ప్రాంతంలో అగ్ని మంటలు కాకుండా ప్రత్యేక్య ఫైర్ రేస్క్యు 02 టీం లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.
అటవి ప్రాంతంలో పశువుల,గొర్రె కాపారులు ఎవరు కూడా వెళ్లొద్దు అని అక్కడ ఎవరైనా మంటలు పెట్టిన అటవీ చట్టం 1967 వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం అటవీకి నిప్పు పెట్టడం నేరంమని అటవీ కి చుట్టూ ఉన్న గ్రామస్తులు అటవీ సిబ్బంది కి సహాకరించాలనికోరారు..అటవీ ప్రంతంలో అగ్గిపెట్టెలు కానీ, ఎలాంటి ప్లాస్టిక్ పదార్తలు తీసుకువెళ్ళరాదు అని కోరడమైనది. వారంలో ప్రతి గ్రామంలో అవగహన సదస్సు కార్యక్రమలు చేపట్టనున్నట్లు తెలిపారు.
. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు ముజీబ్ ఘోరి, కాషాన్న, భయ్యన్న, శివ, నీలేష్, జయరాజ్, మల్లేష్,మంజుల, బీట్ అధికారులు పాల్గొన్నారు

## పట్టణ అభివృద్ధి పై కౌన్సిలర్స్ తో సమావేశం నిర్వహించిన - మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్



**వికారాబాద్ డిసెంబర్ 3:** పరిగి పట్టణ అభివృద్ధికి మంజూరైన నిధులను ఏ విధంగా ఉపయోగించాలి పట్టణంలో ఇంకా చేయవలసిన అభివృద్ధి పట్ల మున్సిపల్ కార్యాలయంలో పట్టణ కౌన్సిలర్స్, తో ముఖ్య సమావేశం నిర్వహించిన పరిగి పట్టణ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. పరిగి పట్టణంలోని వివిధ వార్డుల్లో పెండింగ్ లో ఉన్న అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల పనులకు గాను ప్రతి వార్డ్ కు 3 లక్షల చొప్పున కేటాయించి ఆయన తెలిపారు.45 లక్షల రూపాయలతో మున్సిపల్ 15వ ఆర్థిక సంవత్సర నిధుల ద్వారా పార్కులు నర్సరీలు ఏర్పాటు చేయుటకు 30 లక్షల రూపాయలతో కౌన్సిల్,కోఆప్షన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మాన ఆమోదించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కల్లు ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిల్ కో వైస్ చైర్మన్ కల్లు ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్స్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన...



**భద్రాద్రి కొత్తగూడెం: డిసెంబర్ 02,** ఇల్లందు నియోజకవర్గ, టేకులపల్లిమండలంలో రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం 15.38 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టానున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.మొదటగా సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళ్ళు 2.2 కిలో మీటర్ల రహదారి, ఎర్రాయి గూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి, దాసు తండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, బొడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి బంగారం పల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలోమీటర్లరహదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు మరియు గంగారం నుండి ఉలవచిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్ టి ఎస్ టి ఎఫ్ నిధులు 15.38 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు. రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. టేకులపల్లి మండలం గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్నిమంత్రి ఆకస్మికంగా తనిఖీ. ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా లేదా అని అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా, వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి స్వీకరించి దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తాసిల్దారు భవాని ని ఆదేశించారు. ఈ పర్యటనలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్,నళిని,జిల్లా అధికారులు మరియు మరియు ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్( పెద్ద శంకరంపేట) డిసెంబర్ 3** రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి పరిషత్ శాఖ పథకాలు ప్రవేశపెడుతూ అభివృద్ధి పరుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు సోమవారం ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా
నారాయణఖేడ్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన విజయోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రంగాల్లో నారాయణఖేడ్ నియోజకవర్గన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుతామన్నారు, అనంతరం ఎమ్మెల్యే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు స్టాఫ్ నర్స్, ఆస్పత్రి సిబ్బంది లకు ప్రభుత్వం తరఫున వారికి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు హాస్పిటల్స్ సూపర్ ఇండెంట్, మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద కౌన్సిలర్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శంకర్ ముదిరాజ్,నరేష్ యాదవ్ మరియు ఆసుపత్రిలోని వైద్యుల బృందం ఆస్పత్రి సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థుల కోసం స్వయం కృషి...

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్.



**టేకులపల్లి: డిసెంబర్ 02,** గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యా బలోపేతం కావడానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ అనుసరిస్తున్న విధి విధానాలు గిరిజన పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో ఉపకరిస్తాయని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు టేకులపల్లి మండలంలో పర్యటనలో భాగంగా ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ రూపొందించిన ఉద్దీపకం పుస్తకములు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బాలబాలికల విద్యాభివృద్ధి పరంగా విద్యార్థులు సులభంగా వివిధ రకాల పాఠ్యాంశంలు సులభంగా నేర్చుకోవడానికి ఈ ఉద్దీపకములు ఎంతో దోహదం చేస్తాయని, ఉపాధ్యాయులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ ఉద్దీపకంలోని అంశాలను పిల్లల చేత తప్పనిసరిగా అర్థమయ్యేలా బోధించి వారి చేత రాయించాలని అన్నారు. అంతకుముందు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ టేకులపల్లి మండలంలోని ముత్యంపాడు లోని జిపిఎస్ పాఠశాల మరియు కోయగూడెంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా బ్రేక్ ఫాస్ట్ నుంచి మొదలుకొని డిన్నర్ వరకు వేడివేడిగా ఆహారము వడ్డించాలని, గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కొరకు ఐటీడీఏ ద్వారా సరఫరా చేసిన ఉద్దీపకంలు బుక్ లెట్స్ తప్పనిసరిగా పిల్లల చేత రాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్

### కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్



**నారాయణకఖేడ్( పెద్ద శంకరంపేట) డిసెంబర్ 3** సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి గారి పర్యటనకు వెళ్లి జిల్లా పాలన అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ జిల్లా తిరుగు ప్రయాణమయ్యారు.
ఇదే సమయంలో మెదక్ మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన రాజు చిన్న శంకరం పేట మండల కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించుకుని బైక్ పై ప్రయాణం చేస్తుండగా బైకు అదుపుతప్పి రోడ్డుపై పడడం జరిగింది. అదే సమయంలో మెదక్ వైపు వస్తున్న జిల్లా పాలన అధికారులు ప్రమాద దృశ్యాన్ని చూసి వాహనాలను ఆపి హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం వైద్యాధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు .
జిల్లా పాలనాధికారులు చూపించిన మానవతా దృక్పథానికి ప్రజలు హర్షిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మమానసపుత్రులలో ఒకడు.
ఇతని పుత్రుడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన భృగువు బ్రహ్మ హృదయ స్థానం నుండి జన్మించెను
ఇతనికి ఖ్యాతి వలన ధాత, విధాత అని ఇద్దరు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుడు, విధాతకు ప్రాణుడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుడు, వేదశిరుని కొడుకు ఉశనస్సు, మృకండుని కొడుకు మార్కండేయుడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యాడు. ఇతడు భాగవత శిరోమణియైన మహాపద్మము అనెడు పురమునందు ఉండెను. ఇతని భార్య పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్తున్నాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహోత్రానికి అవసరమైన సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హోమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవుణ్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు తలచెను
చివరికి నిజము చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు. పులోముడు ఆమెను ఎత్తి కొనిపోవుటకు ప్రయత్నిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను తీసుకుపోవాలని నిశ్చయించి
పెద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనుడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోముని చూడగానే, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగినదంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని పలుకగా భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకుడివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తీసుకెళ్ళాలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హోమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి "ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకుడివే,
కాని నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తావు" అని చెప్పగా అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యేక మక్షరం|
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయః||
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవతరించుచున్నాని
తన వక్షస్థలంపై తన పాదమునుంచి నేత్రం పొడిచేలా చేసుకున్నమహా విష్ణువు కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
అందువల్ల త్రిమూర్తులను పరీక్ష చేయుగల కార్యమునకు మాత్రమే నిర్ణయింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపుటలో మన సత్కార్యమును" అని ఏకీభవించిన వారలు వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై పెట్టిన మహత్ కార్యసాధనకై వారి వద్ద సెలవు గైకొని వెడలినాడు.
నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరీకాక్ష గోవిందా!
గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.
(శ్రీవేంకటేశ్వరునిదివ్య చరిత్ర లో మరికొన్ని విషయాలు సంచికలో తెలుసుకుందాం.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) కొండ మీద దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం. ఆ కొండ మీద కొలువైన కనకదుర్గమ్మ భక్తుల కోర్కెలు తీర్చే అమ్మగా ప్రసిద్ధి చెందింది. [illegible]

### ఇంద్రకీలాద్రి స్థలపురాణం

[illegible]

### దర్శన సమయాలు

రోజూ తెల్లవారుజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారి దర్శనం ఉంటుంది. [illegible] ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. [illegible] రూ. 516 [illegible] రూ. 200 [illegible] 1991 నుంచి ఇంద్రకీలాద్రిపై [illegible] విజయవాడ రైల్వే స్టేషన్, బస్టాండ్ నుంచి ఇంద్రకీలాద్రికి ప్రతి 10 నిమిషాలకు సిటీ బస్సులు ఉన్నాయి. [illegible] రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 వరకు [illegible] రూ. 2,500 [illegible]

# కాలభైరవుడు ఎవరు? శివాలయం బయట ఎందుకు ఉంటాడు?

కాలభైరవుడిని పరమేశ్వరుడి పరిపూర్ణ అవతారంగా భావిస్తారు. బ్రహ్మానిష్టులను అవహేళించిన అజ్ఞానాన్ని తొలగించడానికి రుద్రుడి భృకుటిలోంచి పుట్టిన ఆ మహాశక్తిమంతుడు... దుష్టశిక్షకుడిగా, గ్రహపీడల్ని తొలగించే దేవుడిగా పూజలు అందుకుంటున్నాడు. వారణాసికి కాలభైరవుడే క్షేత్రపాలకుడు.



[illegible]

..అంటుంది శతరుద్రసంహిత. శివపురాణమూ, కాశీఖండమూ కాలభైరవుడి గొప్పతనాన్ని కీర్తించాయి. భైరవుడిని స్మరించుకోవడానికైనా ఓ యోగం ఉండాలంటారు. ఎక్కడో కాలభైరవక్షేత్రం ఉన్నా చాలా సందర్భాల్లో మనం పట్టించుకోం. లోపలికెళ్లాలన్న ఆలోచనా రాదు. అందుకో కారణం ఉందంటారు ఆధ్యాత్మికవేత్తలు. పరమశివుడు మనల్ని ఓరకమైన మాయలో పడేస్తాడు. దీంతో... కాలభైరవుడి మహత్తును అర్థం చేసుకోలేకపోతాడు. ఆ మాయపొర తొలగినవాడు... పరమేశ్వరుడి పూర్ణాంశ అయిన కాలభైరవుడు కళ్లెదుట దర్శనమిస్తాడు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలూ, అపమృత్యు గండాలూ తొలగిపోతాయని ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని మంత్రశాస్త్రం చెబుతోంది. కాశీ మహానగరం, ఉజ్జయిని తదితర ప్రాచీన క్షేత్రాల్లో కాలభైరవుడి ఆలయాలున్నాయి.

**ఎవరీ కాలభైరవుడు...**

శివపురాణంలో కాలభైరవ వృత్తాంతం ఉంది. ఓసారి మహర్షులకు ఈశ్వర తత్త్వాన్ని అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస కలిగింది. ఎవరు చెబుతారా అని ఆలోచించారు. సృష్టికర్తను మించిన బ్రహ్మజ్ఞాని ఎవరుంటారు? నేరుగా బ్రహ్మ తపస్సు చేసుకుంటున్న మేరు పర్వతానికి వెళ్లారు. బ్రహ్మదేవుడు కూడా ఆ నిగూఢ రహస్యాన్ని తప్పక బోధిస్తానని మాటిచ్చాడు. అంతలోనే...సృష్టికర్త చుట్టూ ఓ మాయపొరను సృష్టించాడు పరమేశ్వరుడు. దీంతో, మనసులో ఏ మూలనో ఉన్న అహంకారం బయటికొచ్చింది. 'పిచ్చి మహర్షులా! పరమతత్త్వం గురించి చెప్పేదేముంది? నేనే ఆ మహాతత్త్వాన్ని. స్వయంభువును నేను. విధాతను నేను. సృష్టిస్థితిలయ కారకుడినీ నేను. మీ ప్రశ్నకు జవాబు కూడా నేనే.' అంటూ ప్రగల్భాలు పలికాడు. అక్కడే ఉన్న విష్ణుమూర్తి ఆ మాటలు వినిపించాయి. మాయకే మాయలు నేర్పగలిగిన విష్ణుమూర్తిని కూడా మాయపొర కప్పేసింది. 'కాదుకాదు...నేనే గొప్ప' అంటూ వాదానికి దిగాడు. ఇద్దరూ కలిసి వేదాల దగ్గరికెళ్లారు. వేదాలు పురుషరూపాన్ని ధరించి 'యదంతఃస్థాని భూతాని యత్సర్వం ప్రవర్తతే..' - సకల ప్రాణుల్ని తనలో లీనం చేసుకున్నవాడెవరో వాడే పరమతత్త్వం అంటూ ఆ వేదపురుషుడు పరమేశ్వరుడిని కీర్తించాడు. ఓంకారం కూడా శివుడే సర్వేశ్వరుడని నిర్ధారించింది. అంతలోనే...దివ్యతేజస్సుతో ముక్కంటి ప్రత్యక్షం అయ్యాడు. ఆ ఆకారాన్ని చూసి బ్రహ్మ ఐదో తల ఫక్కున నవ్వింది. దీంతో శివుడు ఆగ్రహంతో ఊగిపోయాడు. భృకుటి ముడిపడింది. అందులోంచి భయంకరమైన ఆకారంతో ఓ కాలపురుషుడు ఆవిర్భవించాడు. అతడే కాలభైరవుడు. భయంకరంగా ఉంటాడు కాబట్టి భైరవుడన్న పేరొచ్చింది. పాపాల్ని పరిహరించేవాడిగా 'పాపభక్షకుడు' అయ్యాడు. కాలభైరవుడికి కాశీనగరం మీద ఆధిపత్యాన్ని ప్రసాదించాడు మహాదేవుడు. శివుడి ఆదేశాన్ని అనుసరించి ...తన వేలిగోటితో బ్రహ్మ ఐదో తలను తెగ నరికేశాడు కాలభైరవుడు. కానీ, ఆ తల కిందపడిపోకుండా భైరవుడి చేతికి అంటుకుపోయింది. అంతలోనే విష్ణువు చుట్టూ తిరుగుతున్న మాయ కూడా తొలగింది. శివతత్త్వాన్ని నోరారా మెచ్చుకున్నాడు. దీంతో, నాగభూషణుడు శాంతించి విష్ణుమూర్తిని ఆలింగనం చేసుకున్నాడు. చేతికి అంటుకున్న బ్రహ్మకపాలాన్ని మాత్రం కాలభైరవుడు వదిలించుకోలేకపోయాడు. ముల్లోకాలూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కాశీనగరంలో కాలుపెట్టగానే, మహాద్భుతం జరిగినట్టు...కపాలం వూడిపడింది. దీంతో కాలభైరవుడు ఆనంద తాండవం చేశాడు. కాశీక్షేత్రంలోని ఆ ప్రాంతమే 'కపాలమోచన' తీర్థంగా ప్రసిద్ధమైంది. ఇక్కడ పిండప్రదానంకు పుణ్యాలు ఇస్తారు. ఈ తీర్థానికి ఎదురుగా కాలభైరవుడు కొలువుతీరాడు. స్థానికులు 'లాట్ భైరవ' అని పిలుచుకుంటారు. ఈ క్షేత్రంలో మహాభైరవాష్టమిని ఘనంగా జరుపుతారు. కార్తీకమాసంలోని కృష్ణపక్ష అష్టమినే...కాలాష్టమిగా, కాలభైరవ జయంతిగా జరుపుకుంటారు. మార్గశిర కృష్ణపక్ష అష్టమిని మహాభైరవాష్టమిగా నిర్వహించుకునే వారూ ఉన్నారు. ఆ రోజు కాలభైరవుడి సన్నిధిలో జాగరణ చేస్తారు.

పరమశివుడి ఆదేశం ప్రకారం...కాలభైరవుడే కాశీ క్షేత్రాధిపతి. ఏ ఆలయానికి వెళ్లినా ముందుగా క్షేత్ర పాలకుడిని సందర్శించుకోవడం ఆచారం. ఇక్కడ అష్టభైరవుల ఆలయాలున్నాయి. విశ్వనాథుడి ఆలయానికి కొద్దిదూరంలో కాలభైరవమూర్తి దర్శనమిస్తాడు. రకరకాల భయాలతో బాధపడేవారు ఇక్కడ రక్షరేకులు కట్టించుకుంటారు. దేవుడికి నైవేద్యంగా మద్యాన్ని సమర్పించడం ఈ క్షేత్ర ప్రత్యేకత. మహారాష్ట్రలోని ప్రాంతంలో కాలభైరవుడిని మసాన్ (శ్మశాన)బాబాగా కొలుస్తారు. ఉజ్జయినిలో వెలసిన కాలభైరవుడు కూడా మహాశక్తిమంతుడని భక్తుల విశ్వాసం. ఢిల్లీ నగరంలోనూ కాలభైరవ క్షేత్రం ఒకటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# రూ.23కోట్లు పోసికొన్న ప్లేయర్‌ను కాదని.. మరో స్టార్‌కు కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలు..! ఆ ఆటగాడు ఎవరో తెలుసా..?




ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 సీజన్‌లో డిపెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ కొత్త కెప్టెన్‌తో బరిలోకి దిగబోతున్నది. గత సీజన్ వరకు శ్రేయాస్ అయ్యర్ జట్టు కెప్టెన్‌గా కొనసాగుతాడు. మెగా వేలానికి ముందు అయ్యర్‌ను కోల్‌కతా రిలీజ్ చేసింది. వాస్తవానికి అతన్ని రిలీజ్ చేసేందుకు ఇష్టం లేకపోయినా.. మెగా వేలంలోకి వెళ్లాలన్న అతని కోరికను కేకేఆర్ నెరవేర్చే ప్రయత్నం చేసింది. వేలంలో తిరిగి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించినా.. పంజాబ్ కింగ్స్ భారీ ధరకు కొనుగోలు చేసింది. తాజాగా ఆ జట్టుకు కెప్టెన్ కోసం వెతుకుతున్నది. గతవారం సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరిగిన వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను రూ. 23.75కోట్లకు కేకేఆర్ కొనుగోలు చేసింది. అయితే, వెంకటేశ్ అయ్యర్‌ని కెప్టెన్‌గా చేసే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, తాజాగా టీమ్ మేనేజ్‌మెంట్ మరో ఆటగాడికి కెపెన్సీ బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. అతనెవరో కాదు అజింక్యా రహానె. రూ. 1.50కోట్ల బేస్ ప్రైస్‌తో రహానేనే కోల్‌కతా ఫ్రాంచైజీ వేలంలో చివరగా కొనుగోలు చేసింది.గతంలో రహానే పలు టోర్నీల్లో వివిధ జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అంతేకాదు చాలాసార్లు టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తించాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీలో ముంబయి జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. ఐపీఎల్‌లో 2018, 2019 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్‌కు రహానే కెప్టెన్‌గా వ్యవహరించాడు. రహానెకు కెప్టెన్సీలో మంచి అనుభవం ఉంది. వేలంలో కేకే కెప్టెన్సీ కోసం బలమైన ఆటగాడిని కొనుగోలు చేయలేకపోయింది. తాజాగా ఈ బాధ్యతను రహానేకి అప్పగించాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలను రహానేకు అప్పగించేందుకు 90శాతం అవకాశం ఉంది. అంతకుముందు వెంకటేశ్ అయ్యర్ కెప్టెన్సీ రేసులో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి కెప్టెన్ కావాలనే కోరికనే వెంకటేశ్ అయ్యర్ వ్యక్తం చేశాడు. కెప్టెన్సీ అనేది ఓ పదవి కాదని తాను నమ్ముతున్నానని.. కానీ, నాయకుడు జట్టుకోసం ఆడగల, సహకారం అందించగలడని అందరూ భావించేలా వాతావరణాన్ని సృష్టించే వ్యక్తని పేర్కొన్నాడు. తనకు ఆ బాధ్యతలు అప్పగిస్తే సంతోషిస్తానని చెప్పుకొచ్చాడు.

# టీమిండియా ధోనీ నెలకొల్పిన సంప్రదాయాన్ని విస్మరించిన రోహిత్ శర్మ.. ట్రోఫీని తీసుకెళ్లి రిషబ్ పంత్ చేతికి



టీమిండియా దశాబ్దాల నుంచి వస్తున్న ఒక పాత సంప్రదాయాన్ని కెప్టెన్ రోహిత్ శర్మ బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియాలోని కాన్ బెర్రాలో భారత్, ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్ జట్ల మధ్య రెండు రోజుల డే/నైట్ వార్మప్ మ్యాచ్ జరిగింది, ఇందులో ఒక రోజు ఆట వర్షంతో తుడిచిపెట్టుకుపోగా.. మిగిలిన ఒక్క రోజు జరిగిన మ్యాచ్‌లో భారత్ జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.పంత్ చేతికి ట్రోఫీఈ వార్మప్ మ్యాచ్ కోసం ట్రోఫీని కూడా క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఉంచింది. దాంతో మ్యాచ్ గెలిచిన అనంతరం ఆ ట్రోఫీని కెప్టెన్ రోహిత్ శర్మ చేతికి ఇవ్వగా.. దాన్ని రోహిత్ శర్మ తీసుకెళ్లి నేరుగా రిషబ్ పంత్ చేతుల్లో పెట్టాడు. దాంతో ఆశ్చర్యపోవడం టీమిండియా అభిమానుల వంతైంది.ధోనీ సంప్రదాయానికి తూట్లుదశాబ్దం క్రితం మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఒక కొత్త సంప్రదాయాన్ని టీమిండియాలో ప్రవేశపెట్టాడు. జట్టు ఏ సిరీస్ లేదా ట్రోఫీ గెలిచినా.. దాన్ని కెప్టెన్ తీసుకొచ్చి జట్టులోకి కొత్తగా వచ్చిన ప్లేయర్ చేతికి తొలుత అందించాలి. ఈ సంప్రదాయాన్ని ధోనీ తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా కూడా కొనసాగిస్తూ వస్తున్నారు. కానీ.. ఆస్ట్రేలియా గడ్డపై సడన్‌గా రోహిత్ శర్మ ఆ సంప్రదాయాన్ని విస్మరించి.. రిషబ్ పంత్ చేతికి ఆ ట్రోఫీ ఇచ్చాడు.మ్యాచ్‌లో భారత్ ఆల్‌రౌండర్ షోమ్యాచ్‌లో ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్ జట్టు 43.2 ఓవర్లలో 240 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో హర్షిత్ రాణా నాలుగు వికెట్లు తీయగా, ఆకాశ్ దీప్ రెండు వికెట్లు, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ తీశారు.ఆ తర్వాత టీమిండియా 46 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ 45 పరుగులు చేయగా, కేఎల్ రాహుల్ 27, శుభ్మన్ గిల్ 50 పరుగులు చేశారు. కెప్టెన్ రోహిత్ శర్మ 3 పరుగులకే ఔటవ్వగా, నితీశ్ రెడ్డి 42, వాషింగ్టన్ సుందర్ 42 పరుగులు చేశారు.

# భారత్‌కు పాక్ జట్టు వెళ్లాలి.. ఓడించి రావాలి.. షోయబ్ అక్తర్ వ్యాఖ్యలు..!



వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్నది. ఈ వెంట్‌కు టీమిండియాను పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. టోర్నీని హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించాలని సూచించింది. ఈ ప్రతిపాదనకు మొదట ససేమిరా అన్నా.. ప్రస్తుతం ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. అయితే, పీసీబీ పలు డిమాండ్లను ఐసీసీ ఎదుట ఉంచింది. ఇందులో ఒకటి భవిష్యత్‌లో భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్ తాము సైతం హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది. అయితే, పీసీబీ ప్రతిపాదనపై అక్తర్ స్పందించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వివాదంలో భారత్, ఐసీసీ వైఖరిని తప్పుపట్టాడు. అయితే, భారత్‌కు వెళ్లకూడదన్న ప్రతిపాదనతో ఏకీభవించలేదు.ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నందున ఆదాయంలో ఎక్కువ వాటా ఇవ్వాలన్న పీసీబీ స్టాండ్‌తో ఏకీభవించాడు మాజీ ఫాస్ట్‌బౌలర్. హోస్టింగ్ హక్కులు, ఆదాయం కోసం డబ్బులు చెల్లిస్తున్నందున తాము పరిస్థితిని అర్థం చేసుకున్నామని.. ఇందులో పాక్ వైఖరి సహేతుకమేనని పేర్కొన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించగలిగే.. వారు (భారత జట్టు) రావడానికి ఇష్టపడకపోతే పీసీబీతో ఆదాయాన్ని ఎక్కువ రేటుతో పంచుకోవాలని.. ఇది మంచి పిలుపేనన్నాడు. అయితే, భవిష్యత్తులో జరిగే ఐసీసీ టోర్నీల కోసం పీసీబీ పాకిస్థాన్ జట్టును భారత్‌కు పంపాలని అక్తర్ అభిప్రాయపడ్డాడు. భారత్‌ను సొంత మైదానాల్లోనే ఓడించేలా పాక్ జట్టును తీర్చిదిద్దాలన్నాడు.'భవిష్యత్తులో భారత్‌లో ఆడే విషయానికి వస్తే, మనం స్నేహ హస్తం చాచి అక్కడికి వెళ్లాలి. భారత్‌కు వెళ్లి అక్కడ వాళ్లను ఓడించాలి. భారత్‌తో ఆడండి.. అక్కడే వారిని ఓడించి తిరిగి రండి' అని పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా.. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పీసీబీ అంగీకారం తెలిపిందని.. ఈ విషయంలో ఒప్పందం జరిగిందని సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయి వేదికగా జరుగుతాయి. అయితే, భారత్ సెమీఫైనల్స్‌కు చేరితే ఒకటి పాక్‌లో, మరొకటి దుబాయిలో జరుగుతాయి. భారత్ ఫైనల్‌కు చేరితే ఫైనల్ సైతం దుబాయిలోనే జరుగుతుంది. ఒకవేళ భారత్ నాకౌట్ దశకు చేకపోతే సెమీఫైనల్స్, ఫైనల్ రెండూ పాక్‌లోనే నిర్వహిస్తారు.

# మరోసారి చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన ఇస్రో.. 4న ప్రోబా-3 మిషన్ ప్రయోగం..!

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరోసారి చరిత్ర సృష్టించేందుకు రెడీ అయ్యింది. భానుడి రహస్యాలను ఛేదించేందుకు సిద్ధమైంది. గతంలో ఆదిత్య ఎల్-1 మిషన్‌ను చేపట్టిన ఇస్రో తాజాగా.. ప్రోబా-3 మిషన్ ప్రయోగించబోతున్నది. వివిధ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రయోగంలో భాగస్వాములయ్యారు. మిషన్ ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంటుండగా.. శాటిలైట్‌ను నింగిలోకి ఇస్రో విజయవంతమైన రాకెట్ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ తీసుకెళ్లనున్నది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (%ఙూూా%) ప్రోబా-3 మిషన్‌ను డిసెంబర్ 4న ఏపీలోని శ్రీహరికోట స్పేస్‌పోర్ట్ నుంచి ప్రయోగించనున్నట్లు ఇస్రో వెల్లడించింది.

ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ప్రోబా-3ని ప్రయోగించబోతున్నారు. బుధవారం సాయంత్రం 4:08 గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనున్నది. మిషన్‌లో భాగంగా 550 కిలోల బరువున్న ఉపగ్రహాలను ప్రత్యేకమైన దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంచనున్నట్లు ఇస్రో పేర్కొంది. ఇది సంక్లిష్ట కక్ష్యలోకి ఖచ్చితత్వంతో ప్రయోగం నిర్వహించేందుకు విశ్వసనీయతను పీఎస్ఎల్‌వీ బలోపేతం చేస్తుందని పేర్కొంది. మిషన్‌లో భాగంగా యూరోపియన్ ఏజెన్సీ సూర్యుడి వాతావరణంలోని బయటి, అత్యంత వేడిపొర అయిన సోలార్



కరోనాను అధ్యయనం చేయనున్నది. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి.తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించబోతున్నారు. ఈ రెండేళ్ల సుదీర్ఘ మిషన్ ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# చాంపియన్స్ సింధు, సేన్ తెలుగమ్మాయి



లక్నో: తెలుగమ్మాయి, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు రెండేండ్ల బీడబ్ల్యూఎఫ్ టైటిల్ నిరీక్షణకు ఎట్టకేలకు తెరదించింది. స్వదేశంలో జరిగిన సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో ఆమె టైటిల్ గెలిచింది. లక్నో వేదికగా ముగిసిన ఈ టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో సింధు.. 21-14, 21-16తో వు లు యు (చైనా)పై గెలిచింది. తద్వారా ఆమె ఈ టోర్నీని మూడుసార్లు నెగ్గినట్లైంది. 2017, 2022లోనూ ఆమె ఈ టోర్నీలో విజేతగా గెలిచింది. గతంలో సైనా నెహ్వాల్ మాత్రమే ఈ టోర్నీలో మూడుసార్లు విజేతగా నిలవగా తాజాగా సింధు ఆమె రికార్డును సమం చేసింది. సింధుతో పాటు పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ-గాయత్రి గోపీచంద్ ద్వయం టైటిల్స్‌ను సొంతం చేసుకుంది. పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో లక్ష్యసేన్.. 21-6, 21-7తో జియా హెంగ్ జేసన్ (సింగపూర్)పై అలవోక విజయం సాధించాడు. మహిళల డబుల్స్‌లో త్రిసా-గాయత్రి జోడీ.. 21-18, 21-11తో బావో లి జింగ్-లీ కియాన్ (చైనా)ను చిత్తు చేసి తొలిసారి సూపర్ 300 టైటిల్‌ను కైవసం చేసుకుంది.సింధు ఆధిపత్యం..గత రెండేండ్లుగా బీడబ్ల్యూఎఫ్ టైటిల్ వేటలో ఉన్న సింధు.. ఈ టోర్నీ ఆసాంతం అదరగొట్టింది. ఇరా శర్మ, ఉన్నతి హుడా వంటి యువ భారత షట్లర్లు ఆమెకు కఠిన పోటీనిచ్చినా వారిని అధిగమిస్తూ ఫైనల్ చేరింది. తుదిపోరులో ఆమె.. తొలి గేమ్ బ్రేక్ సమయానికి 11-9తో ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె జోరు పెంచి గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో చైనా అమ్మాయి పుంజుకునేందుకు యత్నించింది. ఒకదశలో వు.. 11-10తో ఆధిక్యంలో ఉన్నా సింధు గేర్ మార్చింది. వు చేసిన తప్పిదాలను పసిగట్టిన ఆమె.. తనదైన స్మాష్‌లు, ఫోర్‌హ్యాండ్ షాట్లతో విరుచుకుపడి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. గత కొంతకాలంగా పలు టోర్నీలలో సెమీస్‌కు చేరిన సింధు.. కీలక మ్యాచ్‌లలో విఫలమైనా ఈ టోర్నీలో మాత్రం ఆ తప్పులను పునరావృతం కాకుండా చూసుకుంది.01ఇక పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో లక్ష్యసేన్ దుమ్మురేపాడు. సేన్ దూకుడుకు ప్రత్యర్థి నుంచి కనీస ప్రతిఘటన కూడా ఎదురుకాలేదు. మ్యాచ్ ఆద్యంతం అతడిదే ఆధిపత్యం. రెండు గేమ్స్‌లోనూ ప్రత్యర్థి 5 పాయింట్లు కూడా చేరకుండానే సేన్ విజయం దాదాపు ఖరారైంది.పురుషుల, మహిళల సింగిల్స్, మహిళల డబుల్స్‌లో అదరగొట్టిన భారత్‌కు మిక్స్‌డ్ డబుల్స్‌తో పాటు పురుషుల డబుల్స్‌లో నిరాశ ఎదురైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల్ జంట.. 21-18, 14-21, 8-21తో డెచాపోల్-సుపిస్సర (థాయ్‌లాండ్) చేతిలో పరాభవం పాలై రన్నరప్‌తో సరిపెట్టుకున్నారు. పురుషుల డబుల్స్‌లో పృథ్వీ కృష్ణమూర్తి-సాయి ప్రతీక్ ద్వయం.. 14-21, 21-19, 17-21 తో హువాంగ్ డి లియు యాంగ్ (చైనా) చేతిలో ఓడింది.


# ఏ బీమా ఉత్తమం? ఎవరికి ఎప్పుడు.. ఎక్కడ..

ఎవరికి ఎప్పుడు.. ఎక్కడ.. ఏమవుతుందో తెలుసుకోవడం చాలా కష్టం. అందుకే ప్రతీ ఒక్కరికీ బీమాతోనే ధీమా. ఆపత్కాలంలో ముఖ్యంగా మనం లేని రోజున మన కుటుంబానికి కొండంత అండగా ఉండేది బీమానే మరి. అలాంటి బీమాల్లో అనేక రకాలున్నాయి. జీవిత బీమా, ఆరోగ్య బీమా, టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌లు ఇలా ఎన్నో ఉన్నాయి. ప్రీమియంలు, కాలవ్యవధులు, వాటి ప్రయోజనాలనుబట్టి ఆయా వర్గాల్లో ఇవి ఆదరణను సొంతం చేసుకుంటున్నాయి. అయితే ఇటీవలికాలంలో టర్మ్ ప్లాన్స్‌కు, వ్యక్తిగత ప్రమాద బీమాలకు చాలా డిమాండ్ కనిపిస్తున్నది. మరి వీటిలో ఏది ఉత్తమం? అసలు ఈ రెండింటిలో ఉన్న తేడాలేమిటి?టర్మ్ ఇన్సూరెన్స్ అనేది జీవిత బీమాలో ఓ రకం. నిర్ణీత కాలవ్యవధికిగాను పాలసీదారునికి లైఫ్ కవరేజీనిస్తుంది. ఒకవేళ పాలసీ కాలంలో పాలసీదారుడు చనిపోతే బీమా సంస్థ నామినీలకు బీమా సొమ్మును అందిస్తుంది. కుటుంబ పెద్ద లేని లోటును, ప్రధానంగా కుటుంబ సభ్యుల భవిష్యత్తు ఆర్థిక అవసరాలను తీర్చడంలో టర్మ్ ప్లాన్లు చాలాచాలా పాపులారిటీనే సంపాదించాయి. నెల, 3 నెలలు, 6 నెలలు, ఏడాది చొప్పున ఈ బీమా కోసం పాలసీదారులు ప్రీమియం మొత్తాలను చెల్లించవచ్చు. కొన్ని ప్లాన్లలో ఒకేసారి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మరికొన్ని ప్లాన్లకు పాలసీదారుడు తన వీలునుబట్టి కాలవ్యవధి మొత్తానికి చెల్లించే ప్రీమియంలను ముందే చెల్లించే వెసులుబాటు కూడా ఉంటుంది.ఉదాహరణకు మీ పాలసీ కాలవ్యవధి 20 లేదా 30 ఏండ్లు ఉందనుకుంటే దాని ప్రీమియంలను ఆ 20-30 ఏండ్లు నిర్ణీత వాయిదాల్లో చెల్లించుకోవచ్చు. లేదంటే ప్రీమియం మొత్తాన్ని 5, 10, 15 ఏండ్లకు కుదించి కూడా వాయిదాల పద్ధతుల్లో చెల్లించవచ్చు. ఇక పాలసీ తీసుకునేటప్పుడున్న వయసు, విద్య, ఆరోగ్య పరిస్థితులు, ఆదాయం, బీమా ప్రయోజనం, కాలవ్యవధిల ప్రకారం ప్రీమియంలను, బీమా మొత్తాలను నిర్ణయిస్తారు. అయితే ఈ టర్మ్ ఇన్సూరెన్స్‌ల్లో మనీ బ్యాక్, మనీ బ్యాక్ లేని పాలసీలు కూడా ఉంటాయి.



పాలసీదారుడు పాలసీ కాలవ్యవధిలో చనిపోకుంటే చెల్లించిన ఆ ప్రీమియంలు తిరిగి రావు. చనిపోతే మాత్రం హామీ మేరకు పాలసీ సొమ్ము మొత్తం వచ్చేస్తుంది. ఇక్కడితో ఆ పాలసీ ముగిసిపోతుంది. ఒకవేళ చనిపోకున్నా కట్టిన ప్రీమియంలు తిరిగి రావాలంటే మాత్రం.. సాధారణ ప్రీమియం కంటే ఎక్కువ మొత్తాలను చెల్లించాల్సి ఉంటుంది. ఇక కనిష్ఠంగా 4 ఏండ్ల నుంచి గరిష్ఠంగా 60 ఏండ్లదాకా టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ కాలవ్యవధిని నిర్ణయించుకోవచ్చు. మీ వయసుపై ఇది ఆధారపడి ఉంటుంది.వ్యక్తిగత ప్రమాద బీమావ్యక్తిగత ప్రమాద బీమా అనేది ప్రమాదం బారినపడ్డ పాలసీదారులకే వర్తిస్తుంది. ప్రమాదం కారణంగా చనిపోయినా, లేదంటే శాశ్వత అంగవైకల్యానికి గురైనా, తీవ్ర గాయాలపాలైనా పాలసీని క్లెయిం చేసుకోవచ్చు. ఎలాంటి ప్రమాదం సంభవించకపోతే పాలసీ వర్తించదు. ప్రమాదంతో దవాఖానపాలైనా వైద్య ఖర్చుల కోసం బీమా సొమ్మును పొందే వెసులుబాటు ఉంటుంది. కానీ పాలసీ నిబంధనలు, షరతులకు లోబడి ఈ సౌకర్యాలను అందుకోగలం. అయితే ప్రమాదం సహజంగా కాకుండా ఉద్దేశపూర్వకంగా జరిగినట్టు ఉంటే మాత్రం బీమా సొమ్ము రాదు. ఉదాహరణకు మీరు కారులో వెళ్తున్నప్పుడు ప్రమాదం సంభవిస్తే.. అప్పుడు క్లెయిం రిస్క్‌లో పడుతుంది.


# హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకునేటప్పుడు పక్కాగా ఉండాల్సిన విషయాలు!




ఆరోగ్య బీమా అనేది చాలా ముఖ్యమైనది. ఈ ఆధునిక యుగంలో ఏ రోగం ఎప్పుడైనా రావచ్చు. అలాంటి సమయంలో డబ్బులు చాలా మొత్తంలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఆరోగ్య బీమా ఉంటే ఇలాంటి పరిస్థితులను సులభంగా ఎదుర్కోవచ్చు. ఒక వ్యక్తి ఆరోగ్య బీమా పాలసీని కొనుగోలు చేసేటప్పుడు కొన్ని ముఖ్యమైన అంశాలను అనుసరించాలి. భారతదేశంలో వైద్య ఖర్చులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఈ ఖర్చులు ఏటా 10 శాతం ఎక్కువ అవుతున్నాయి. అటువంటి సందర్భంలో ఒక వ్యక్తి వైద్య బీమా పాలసీని కలిగి ఉండటం చాలా అవసరం. కానీ మనం బీమా పాలసీ కోసం సెర్చ్ చేసినప్పుడు పాలసీలో అందించే ప్రయోజనాలు, ఏది ఎంచుకోవాలి అనే విషయంలో గందరగోళం మొదలవుతుంది. ఈ సమయంలో మనం కొన్ని విషయాలు తెలుసుకోవాలి.వైద్య ఖర్చులు ఏటా 10-12 శాతం పెరుగుతున్నాయి. అందువల్ల నేటి పాలసీ పెరుగుతున్న ఖర్చులను కవర్ చేయదు. ద్రవ్యోల్బణం, ఊహించని వైద్య అత్యవసర పరిస్థితుల నుండి మమ్మల్ని రక్షించడానికి కనీసం 10-15 లక్షల రూపాయల విలువ చేసే బీమా చేయించుకోవాలి. ఎల్లప్పుడు ఎమర్జెన్సీ ఫండ్ కూడా కొంత మెయింటెన్ చేయాలి.టాప్-అప్ ప్లాన్ ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్‌లను చూడండి. నిర్దిష్ట పరిమితి తర్వాత ఆసుపత్రి ఖర్చులను కవర్ చేయడం ద్వారా మీ ప్రాథమిక పాలసీని భర్తీ చేస్తుంది. ప్రీమియం పెంచకుండానే మీ కుటుంబ ఆరోగ్య కవరేజీని పెంచడానికి ఇది ఒక మార్గం.ఆరోగ్య బీమా పాలసీని కొనుగోలు చేసేటప్పుడు ముందుగా ఉన్న వ్యాధులను సరిగ్గా పేర్కొనాలి. ఈ విధంగా మీకు ఏది అవసరమో తెలుస్తుంది. మీ ఆరోగ్య పరిస్థితులను బహిర్గతం చేయకుంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాలి. మీరు సమర్పించిన వివరాలన్నీ సరైనవని నిర్ధారించుకోవడానికి మీ దరఖాస్తును జాగ్రత్తగా చదవాలి. మీ అప్లికేషన్‌లో ఎన్ని అంశాలు కవర్ అయ్యాయో చూసుకోవాలి.సెక్షన్ 80 కింద పన్ను మినహాయింపులు దీనికి బోనస్.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఎన్నాళ్లకెన్నాళ్లకు.. షోలే డైరెక్టర్‌తో హరీష్ శంకర్



49 ఏండ్ల క్రితం సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ క్రియేట్ చేసి భారతీయ సినీ చరిత్రలో ఐకానిక్ ఫిలిమ్స్‌లో ఒకటిగా నిలిచింది షోలే రమేశ్ షిప్పి డైరెక్ట్ చేసిన ఈ సినిమా ఎంతమంది సెలబ్రిటీలను ప్రభావితం చేసిందో చెప్పడం కొంచెం కష్టమే. ఈ సినిమాను స్ఫూర్తి పొందినవారిలో టాలీవుడ్ నుంచి చాలా మంది డైరెక్టర్లుంటారు. వీరిలో ఒకడు హరీష్ శంకర్‌షోలేలో విలన్ పాత్రనే గబ్బర్ సింగ్ టైటిల్‌గా పెట్టి పవన్ కల్యాణ్‌తో ఇండస్ట్రీ రికార్డులు కొల్లగొట్టాడు హరీష్ శంకర్. తన సినిమాలపై షోలే ప్రభావం చాలా ఉంటుందని చెప్తుండే ఈ దర్శకుడికి తన అభిమాన దర్శకుడు రమేశ్ షిప్పిని కలిసే అరుదైన అవకాశం వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అందరితో షేర్ చేసుకున్నాడు హరీష్ శంకర్. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ వుతోంది. టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా కొనసాగుతూ.. ఇన్నేళ్ల తర్వాత తొలిసారి తన అభిమాన దర్శకుడు రమేశ్ షిప్పి.. చిట్ చాట్ చేయడం చాలా ప్రత్యేకమనే చెప్పాలి. హరీష్ శంకర్ ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఏడాది మిస్టర్ బచ్చన్ సినిమాతో ఊహించని ఫ్లాప్ మూటగట్టుకున్న హరీష్ శంకర్.. పవన్ కల్యాణ్ చూస్తున్నాడు.



# అల్లు అర్జున్ పుష్ప 2పై టీడీపీ ఎంపీ సెటైరికల్ ట్వీట్.. ఫ్యాన్స్ దెబ్బకు డిలీట్!



అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా కోసం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. నేషనల్ వైడ్ అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పుష్ప 2తో బన్నీ ఎలా మెస్మరైజ్ చేస్తారా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తుండగా.. ఈ సినిమాపై కావాల్సినంత నెగెటివ్ ప్రచారం చేయడానికి కూడా కొంతమంది కాచుకుని కూర్చున్నారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్‌పై నంద్యాల టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి చేసిన సెటైరికల్ ట్వీట్ సంచలనంగా మారింది. కానీ బన్నీ ఫ్యాన్స్ నుంచి విమర్శలు రావడంతోనో లేదో.. టీడీపీ అధిష్ఠానం నుంచి ఆదేశాలు రావడంతోనో సైలెంట్‌గా ఆ ట్వీట్‌ను డిలీట్ చేసింది. కానీ అప్పటికే నెటిజన్లు ఆ ట్వీట్‌ను స్క్రీన్‌షాట్ తీసుకోవడంతో సోషల్‌మీడియాలో అది వైరల్‌గా మారింది." అల్లు అర్జున్ గారూ.. నంద్యాలలో మీరు చేసిన ఎన్నికల ప్రచారాన్ని మా ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నారు. నంద్యాలలో మీరు ప్రీ ఎలక్షన్ ఈవెంట్ నిర్వహించిన విధంగానే.. పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా ఇక్కడే నిర్వహించాలని ఆశిస్తున్నాం. నంద్యాలో పర్యటించాలన్న మీ సెంటిమెంట్ మాకు బాగా వర్కవుట్ అయ్యింది.. మీ సెంటిమెంటే ఇప్పుడు మా సెంటిమెంట్ అల్లు అర్జున్ గారూ.. మీ పుష్ప 2 చిత్రం పాన్ ఇండియా లెవల్‌లో భారీ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం." అంటూ టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి ట్వీట్ చేశారు. దీనిపై అల్లు ఫ్యాన్స్ నుంచి విమర్శలు భారీగానే వచ్చాయి. ఈ క్రమంలోనే శబరి తన ట్వీట్‌ను డిలీట్ చేశారు.

ఇటీవల ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ తన మిత్రుడు, వైసీపీ నేత శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి కోసం నంద్యాలకు వెళ్లారు. వైసీపీని ఓడించడమే లక్ష్యంగా పవన్ కల్యాణ్ జనసేన పార్టీ టీడీపీ, బీజేపీతో కలిసి కూటమిగా పోటీ చేసింది. అయినప్పటికీ పవన్ కల్యాణ్‌ను కాదని.. నంద్యాలలో శిల్పా రవికి మద్దతుగా వైసీపీ తరఫున ప్రచారం చేయడం అప్పట్లో సంచలనం రేపింది. దీంతో టీడీపీ వాళ్లే కాకుండా సమాచారం.

# వెంకటేశ్-ఐశ్వర్యరాజేశ్ గోదారి గట్టుపై సందడి చేసే టైం ఫిక్స్




టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ సంక్రాంతికి వస్తున్నాం అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 3గా రాబోతుంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు ప్రోమో ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో టైంపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ సాంగ్‌ను రేపు ఉదయం 11:07 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. రమణ గోగుల, మధు ప్రియ పాడిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశాడు. ఈ పాట సినిమాకు హైలెట్ కాబోతుందని ఐశ్వర్యరాజేశ్-వెంకీ కాంబో లుక్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఇటీవలే ఈ సినిమాలో వెంకటేశ్ -మీనాక్షి చౌదరి కాంబోలో వచ్చే ఓ పాటను డెహ్రాడూన్, ముస్సోరి, రిషికేశ్ లాంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోని అందమైన లొకేషన్లలో చిత్రీకరిస్తున్నట్టు విడుదలచేశారు .

# మీరు ఎమ్మెల్యే.. నేను ఎమ్మెల్యే అంటున్న నవీన్ పొలిశెట్టి..

### ఫన్‌గా అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే కొత్త ప్రోమో



టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే సీజన్ 4లో ప్రతీ ఎపిసోడ్‌కు ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ వెళ్తున్నాడు. ఇప్పటివకే పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. తాజాగా శ్రీలీల, నవీన్ పొలిశెట్టితో కొత్త ఎపిసోడ్ చేసింది బాలకృష్ణ టీం. ఎపిసోడ్ 6 ప్రోమోను విడుదల చేశారు.మీరు ఎమ్మెల్యే..నేను ఎమ్మెల్యే.. మీరు మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. నేను మెంబర్ ఆఫ్ లాస్ట్ బెంచ్ అసోసియేషన్.. అంటూ ఫన్ టైమింగ్ కామెడీతో షురూ అయింది ప్రోమో. రియల్ లైఫ్‌లో చిట్టీ దొరికిందా..? అని నవీన్ పొలిశెట్టి అడిగాడు బాలకృష్ణ. డేట్‌కు వెళ్దామన్నామనుకో ఏ యాక్టర్‌ను తీసుకొని వెళ్తామని అడిగితే.. మనం ఇప్పటికే డేట్‌లో ఉన్నామంటున్నాడు నవీన్ పొలిశెట్టి. బాలయ్యతో శ్రీలీల, నవీన్ పొలిశెట్టి సరదా చిట్‌చాట్, ఆటపాటతో సాగుతున్న సీజన్ 4 ఎపిసోడ్ 6 ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఫుల్ ఎపిసోడ్ డిసెంబర్ 6న విడుదల కానుంది. ఇప్పటికే ఈ షోలో ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు, మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, కోలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ సందడి చేశారని తెలిసిందే.

# దసరా దర్శకుడితో చిరంజీవి సినిమా ఫైనల్.. వివరాలివే..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర సినిమాతో బిజీ ఉన్నాడని తెలిసిందే. సోషియా ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాకు మల్లిడి వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉంది. కాగా దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న శ్రీకాంత్ ఓదెల చిరంజీవి చేయబోతున్నాడని ఇప్పటికే వార్తలు తెరపైకి వచ్చాయి. తాజాగా దీనికి సంబంధించిన క్రేజీ వివరాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కేవలం ఒక్క మీటింగ్‌లోనే స్క్రిప్ట్‌కు ఒకే చెప్పేశాడట చిరు. శ్రీకాంత్ ఓదెల క్రియేటివ్ విజన్‌కు ఇంప్రెస్ అయిన చిరంజీవి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకునే చాలా మంది యువ దర్శకుల్లో ఒకడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించబోతున్నారు.ఈ చిత్రంలో చిరంజీవిని చాలా ఫ్రెష్ లుక్‌తో నయా అవతార్‌లో చూపించబోతున్నాడట. చిరంజీవి అభిమానులను ఎంగేజ్ చేసేలా సర్‌ప్రైజింగ్ పాత్రను డిజైన్ చేశాడని ఇన్‌సైడ్ టాక్. ఇంతకీ ఈ ఇద్దరు ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకొస్తారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.దీనిపై రాబోయే రోజుల్లో అధికారిక ప్రకటనతో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. కెరీర్ తొలినాళ్లలోనే మెగాస్టార్‌ను డైరెక్ట్ చేసే అరుదైన అవకాశాన్ని కొట్టేసిన దసరా డైరెక్టర్ మరి అభిమానులను ఎలా ఎంటర్‌టైన్ ఆసక్తికరంగా మారింది.

# ఐకానిక్ డ్రెస్‌ను సేల్‌కు పెట్టిన ఉర్ఫీ జావెద్.. ధర తెలిస్తే షాకే..!



ఉర్ఫీ జావెద్ ఈ పేరు తెలియని వారు ఉండరు. మరీ ముఖ్యంగా సోషల్ మీడియాను ఫాలో అయ్యే వారికి సుపరిచితమే. హాట్ హాట్ ఫొటోలతో సోషల్‌మీడియాలో హీట్ పుట్టిస్తుంటుంది. కొత్త కొత్త ఫొటో షూట్స్ తో కుర్రకారు మతిపోగొడుతుంటుంది. ఎవరూ ఊహించని విధంగా వెరైటీ ఔట్‌ఫిట్స్ (దుస్తులు)లో దర్శనమిస్తూ.. ఉర్ఫీ జావెద్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది.

అయితే, తాజాగా ఈ బ్యూటీ తన కలెక్షన్స్‌లోని ఓ ఐకానిక్ డ్రెస్‌ను సేల్‌కు (%దీబ్వతీటశ్రీఎ ఐతీవం వాఅ ఝశ్రీవ%) పెట్టింది. ఓ ఈవెంట్‌లో ఉర్ఫీ సీతాకోక చిలుకల థీమ్‌తో ప్రత్యేకంగా డిజైన్ చేసిన డ్రెస్‌ను ధరించిన విషయం తెలిసిందే. ఆఫ్-షోల్డర్ నెక్‌లైన్ ఫ్యాబ్రిక్‌తో స్టిచ్ చేసిన త్రీడీ ఫ్లోరల్ బ్లాక్ డ్రెస్ నెటిజన్లకు తెగ నచ్చింది. ప్రస్తుతం ఆ డ్రెస్‌నే ఉర్ఫీ విక్రయించాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. అయితే, దీని ధర ఏకంగా రూ.3 కోట్లకుపైనే అని ప్రకటించింది. 'హాయ్ మై లవ్లీస్.. అందరికీ చాలా ఇష్టమైన నా సీతాకోకచిలుక డ్రెస్‌ను విక్రయించాలని నిర్ణయించుకున్నా. దీని ధర కేవలం రూ. 36,690,000 మాత్రమే (మూడు కోట్లా 66 లక్షలా 90 వేలు). ఆసక్తి ఉన్న వాళ్లు సంప్రదించగలరు' అంటూ పోస్ట్ పెట్టింది. ఈ సీతాకోక చిలుకల డ్రెస్‌ను వేసుకున్న ఫొటోలను కూడా జతచేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'మీరు చెప్పినదానికంటే నా దగ్గర రూ.50 మాత్రమే తక్కువ ఉంది. లేదంటే నేను కామెంట్ 'ఈఎమ్ఐ ఆప్షన్ లేదా..?' చేస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861